31-8-63 2

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
[illegible]	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

101858

మహాత్మాగాంధీ జీవితంపై చలనచిత్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

మహాత్మాగాంధీ జీవితము పై చలనచిత్ర నిర్మాణానికి ప్రభుత్వం [illegible] నిర్మాతకు నా అనుమతి మంజూరు చేసింది. యీవారం రాష్ట్రపతులో అడుగుగా [illegible] నిర్మాణ [illegible] అభ్యంతరం లేని తెలుపబడింది. సమాచార ప్రసార మంత్రి [illegible] పాల [illegible] చెప్పారు. అయితే [illegible] తరువాత [illegible] అడిగినట్లు [illegible] పరిశీలన జరుగుతుంది. పత్రికా అధికారులతో దర్శన అనుకున్నట్లు [illegible] తన సమాధానములో [illegible] తెలిపారు.

నగరంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమాక్రమణలపై సర్వే

నందా, టి.టి. కె, స్వర్ణ సింగ్‌లకు కొత్త శాఖలు

కేంద్ర మంత్రులు ఆర్గురి రాజీనామాలకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

శ్రీ గుల్జారీలాల్ నందాను హోంశాఖ మంత్రిగానూ, శ్రీ టి. టి. కృష్ణమాచారిని ఆర్థిక మంత్రిగానూ, సర్దార్ స్వరణ్ సింగ్‌ను ఆహార వ్యవసాయ మంత్రిగానూ ప్రధానమంత్రి నెహ్రూ నేడు రాష్ట్రపతి నియమించారు.

కేంద్రమంత్రి వర్గములో తమ తమ పదవులకు శ్రీ మొరార్జీ దేశాయి, శ్రీ జగజీవన్ రామ్, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ యస్.కె. పాటిల్, శ్రీ తెలవాడ గోపాలరెడ్డి, డా॥ కె. యల్. శ్రీ మాలి సమర్పించిన రాజీనామాలను రాష్ట్రపతి ఆమోదించారని రాష్ట్రపతి భవనమునుండి నేడు తెలుపబడ్డ ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేయబడింది.

[illegible] నూతనా లిచ్చిన మంత్రులు [illegible] 1న పదవులనుండి వైదొలుగుదురు. అక్టోబరు 2న కొత్త పోర్టుఫోలియో ఆయామంత్రులు స్వీకరిస్తారు. [illegible] శివరామ్, గోపాలరెడ్డి, శ్రీ [illegible] ఎవరు నిర్వహించేది, [illegible] నందా, టి. టి. కె. స్వర్ణ సింగులు నిర్వహిస్తున్న శాఖల నెవరికి చెందేది నేటి ప్రకటనలో లేదు. బహుశా [illegible] వారాలన్నీ 31వ తేదీన ప్రకటనకు [illegible] నమకుంటున్నారు.

.....

ఆసియా నిఘంటుకారుల భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

భారతీయ, దక్షిణాసియా నిఘంటువుల సీనియర్ సంపాదకుడు, సంపాదక కార్యాలయ ప్రధానాధిపతి అయిన ఎలెక్సీవ్ స్లాపిమిర్ ఇవిట్సి, నిఘంటువుల సంపాదకుడు కోమకర్, కోహల్డిమిర్ అఫనాసైవిచ్ అన్న రష్యన్ ఇద్దరునిఘంటుకారులు భారత ప్రభుత్వ ఆహ్వానముమీద సెప్టెంబరు 2 నుంచి అక్టోబరు 29 వరకు సుమారు రెండునెలలపాటు వారు భారతదేశములో పర్యటిస్తారు.

హిందీ-రష్యన్, తమిళ-రష్యన్, బెంగాల్-రష్యన్ నిఘంటువులపై పనిచేయటమే వారు భారతదేశాన్ని సందర్శించటములో ముఖ్యోద్దేశం. ఢిల్లీ, ఆగ్రా, మద్రాస్, అణ్ణామలైనగర్, కలకత్తా, శాంతినికేతన్, వారణాసి, అలహాబాద్ నగరాలను వారు దర్శిస్తారు.

నాగహరాకాపార్టీ దుష్కృత్యాలు

ఇటీవలి ఘర్షణలో ముగ్గురు విద్రోహులు హతం

ఇంఫాల్ (మణిపూర్), ఆగస్టు 29

ఉక్రుల్ అను ప్రదేశానికి 12 మైళ్ళ దూరానగల ఒక ప్రదేశములో నాగ విద్రోహులకు పైనికులకు గస్తీదళానికి ఈనెల 19న సంఘర్షణ జరిగి ముగ్గురు నాగ విద్రోహులు మృతి చెందినట్లు నేడు తెలియ వచ్చింది.

నాగ విద్రోహి గిడల్లో స్థాపించిన హరాకాపార్టీ దుష్కృత్యాలవల్ల గత నాలుగు మాసాల్లో మూడు నాగ గ్రామాలు దగ్ధము చేయబడి 35మంది నాగులు అపహరించబడి 16గురు నాగులు చంపబడ్డారని అధికారరీత్యా తెలుస్తున్నది.

సైనికాధికారులు లెఫ్టినెంట్ జనరల్ కాంథెత్, మేజరు జనరల్ పధానియాలు ఇంఫాల్‌కు వచ్చి మణిపూరు ముఖ్యమంత్రి కొయిరెంగ్ సింగ్‌తో చర్చలు జరిపారు కూడా.

సెప్టెంబరు 16 న మలేసియా నిర్మాణం

కౌలాలంపూర్, ఆగస్టు 29

మలేసియా ఫెడరేషన్ సెప్టెంబర్ 16న ఏర్పడనుంది. దీనిలో మలయా సింగపూర్ బ్రిటిష్ ఉత్తరబోర్నియో సారవాక్ ఉంటాయి. ఈ ఫెడరేషన్ ఆగస్టు31వ తేదీన ఏర్పడవలసి ఉండెను ఇండోనేషియా ఫిలిప్పైన్స్ ఒత్తిడి వల్ల తేదీ మార్చబడినది.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

కరాచి, ఆగస్టు 29

రెడ్‌షర్టు నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను నిర్నిబంధముగా విడుదల చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వ సిద్ధంగా లేదని పాకిస్తాన్ వార్తా సంస్థ తెలుపుచున్నది.

సౌబత్‌పహాడ్ అభివృద్ధి పథకాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

పాత హైద్రాబాద్‌ను నిర్లక్ష్యం చేయరాదని కార్పొరేషన్‌పై మంత్రి శ్రీ బలరామరెడ్డి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

సరయిన రికార్డులు లేనందున జరీటనగరాలలోని అనేక ప్రభుత్వస్థలాలను ధనవంతులయినవారు పలుపురు ఆక్రమించుకొని ఉన్నారనీ చదువుకున్నవారు చట్టాలు తెలిసినవారే ఇలాచేస్తే ఇక పేదవారు ఆక్రమంగా భూములాక్రమించుకోడం లెక్కలోది కాబోదనీ ఈ ఆక్రమాక్రమణలను తొలగించేందుకు ప్రభుత్వము తగు సర్వేజరిపిస్తుందనీ నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

చారిత్రాత్మకమైన సౌబత్‌పహాడును ఒక ఉద్యానవనకేంద్రంగా, విహార కేంద్రముగా అభివృద్ధిపరిచే పథకానికి నేడు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు. సమావేశానికి రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. మేయరు శ్రీమతి కుముదినీదేవి స్వాగతము చెప్పారు.

శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ నగరంలో ఆక్రమాక్రమణల తొలగింపు నకై రెవెన్యూ సర్వేను ప్రభుత్వము జరుపనున్నదన్నారు. నగరాభివృద్ధి కృషిలో పాత హైదరాబాద్ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయరాదని ఆయన కార్పొరేషన్‌కు సూచించారు.

సౌబత్ పహాడ్ నిజాం కాలములో సౌబత్ ఖాయించడానికి, ఫర్మానాలు వినిపించడానికి వాడుకలో ఉండేది. నగర మధ్యంలో ఎత్తైన కొండమీద ఉన్న ఈ ప్రదేశం తర్వాత దుష్టమృగాలకుకూడ కొన్నాళ్ళు ఆలవాలమైంది. ఇక్కడినుండి నగరసుందర దృశ్యాన్ని తిలకించవచ్చును. ఈ ప్రాంతాన్ని ఉద్యానవనముగామార్చి ఒక కాంటీను కూడా నిర్వహించడానికి కార్పొరేషన్ పూనుకోనున్నది.

ముఖ్యమంత్రి శ్రీమతి కుముదినీదేవి కృషిని అభినందించారు. ఆమె రేపే పదవి నుండి వైదొలగాల్సిఉంది. కొత్త కమీషనర్ శ్రీ అజిత్ సింగ్ సామర్థ్యాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రశంసించారు. డిప్యూటీ మేయరు జయాచారి, స్థాయీసంఘాధ్యక్షుడు శ్రీ బాలరాం కూడా ప్రసంగించారు.

.....

చైనాకు బ్రిటన్ ఆయుధాల్ని అమ్మదు

సర్ పాల్ గోరెబూత్ వాగ్దానం

మద్రాసు, ఆగస్టు 29

భారతదేశంతో చైనాకు ఏర్పడిన వివాదం సందర్భముగా చైనాకు బ్రిటను ఆయుధాలేమీ అమ్మడం సంభవించలేదని బ్రిటిష్ హైకమీషనరు సర్ పాల్ గోరెబూత్ నేడిక్కడ అన్నాడు.

సర్ పాల్ గోరెబూత్ ఈ ఉదయం ఇక్కడికి వచ్చాడు. బ్రిటను ఎన్నడూ చైనాకు ఆయుధసహాయం చేయలేదని ఆయన విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ తెలిపాడు. బ్రిటను- చైనాల మధ్య వ్యాపారంపై కొన్ని నిబంధనలున్నాయనీ అవిఇప్పటికీ వర్తిస్తున్నాయనీ కేవలం శాంతికాలపు సరుకులే యీ వ్యాపారములో ఎగుమతి దిగుమతులవుతుండేవనీ అదికూడా చైనా విదేశీ మారక ద్రవ్య పరిస్థితిని బట్టి క్రిందటేడు తగ్గిందనీ సర్ పాల్ అన్నాడు.

చైనాకు బ్రిటిష్ వైకౌంట్ విమానాల అమ్మకాన్ని గురించి ప్రస్తావించి సర్ పాల్ ఈఉప్పందం భారతదేశంలో అవాంతర పరిస్థితి ప్రకటనకు ముందే ఎంతోకాలంక్రితం కుదుర్చుకోబడిందనీ వీటిద్వారా చైనాసేనలు సరిహద్దులకు పంపబడజాలవనీ యీ వైకౌంట్లు అందుకు పనికిరావనీ తెలిపాడు.

ఫరాకాబరాజ్ నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ఫరాకా బరాజ్ నిర్మాణం మరో రెండుసంవత్సరాల్లో పూర్తి కావలసి ఉండగా 4వ పర్యాణాళిక చివరి సంవత్సరం పూర్తి చేయబడుతుంది.

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టరు కె. యల్. రావు యశ్‌పాల్ సింగ్ సదితరులు వేసిన ప్రశ్నకు నేడు లోకసభలో డాక్టరు రావు సమాధానమిచ్చారు.

చైనా బ్యాంకులో పెకింగ్ భక్తులఖాతాలు

బ్యాంకు రద్దుకు ముందు రు. 40 లక్షలు అప్పుగా ఇవ్వబడినటుల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా రద్దుచేసిన చైనా బ్యాంకు వ్యవహారాలు ప్రత్యేక పోలీస్ శాఖచే విచారింపబడుతున్నాయని నేడులోకసభలో ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి తెలిపారు.

చైనా భాషలో వ్రాయబడిన ఈ బ్యాంకుయొక్క ఒకానొక పత్రంలో ఈ బ్యాంకు వాస్తవ ఆర్థిక పరిస్థితి రిజర్వు బ్యాంకుకు తెలుపబడలేదని బ్యాంకు రద్దుచేయబడే ముందు 40 లక్షల రూపాయల మన దేశంలోని ఒక రాజకీయ పక్షపు కొందరు సభ్యులకు ఋణంగా ఇవ్వడం జరిగిందని కలదని ఈ చైనా ద్రవ్యపు లాభాన్ని పొందిన ఆ భారత అగ్రేసరులు ఎవరని హోంశాఖవారు ప్రశ్నించగా పోలీసు దర్యాప్తు తర్వాత ఈ వివరాన్నీ తేలగలవన్నారు.

మహావీర్ త్యాగి:- ఈ బ్యాంకులో చైనా అనుకూల కమ్యూనిస్టులకు పెద్ద ఖాతాలున్నవి. ఈ వ్యక్తులకు అంత ఆధ్యాయం ఎక్కడనుండి వచ్చిందో ప్రభుత్వం విచారించినదా?

ఆర్థిక మంత్రి:- ఈ బ్యాంకులో 2 వేల ఖాతాలున్నాయి. ఇందులో పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్ ఖాతాఒకటి. అన్ని అంశాలు విచారింపబడినమీదనే యదార్థాలు తేలుతవి. ఈ బ్యాంకులో భారత జాతీయులవేర ఉన్న మొత్తం రు. 28 లక్షలు.

రాజ్యసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి ఉమా నెహ్రూ [కాం] మృతికి నేడు రాజ్యసభ శ్రద్ధాంజలి సమర్పించింది. ఈమె నిన్న లక్నోలో మరణించారు. మహిళా రంగంలోకృషి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారీమె.

జనవరి 1 లోగా ఆదాయంపన్ను చెల్లిస్తే 1 శాతం తగ్గింపు

ఆలస్యం చేసిన వారికి అపరాధపు వడ్డీ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ఆదాయపు పన్ను చెల్లింపుదార్లు ఆయామదింపు సంవత్సరంలో జనవరి 1వ తేదీలోగా ఆదాయపు వివరాల జాబితాను పంపి ఆదాయపు పన్ను చెల్లించినట్లయితే వారికే చెల్లించిన దానిలో ఒకశాతం పన్ను తగ్గిస్తారనీ, అతేదీలోగా పన్ను మదింపు జరుగకపోయినా తమ జాబితా ప్రకారము స్వచ్ఛందంగా పైగడువు తేదీ లోపల పన్ను చెల్లించే వారికి ఆ సౌకర్యము ఉంటుందని కేంద్ర ఆర్థికనుంత్రిత్వశాఖ తాయకపు రెవిన్యూశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది. ఆయామదింపు సంవత్సరములో జనవరి 1వ తేదీలోగానే ఆదాయపు జాబితాదాఖలు చేయకపోతే, ఆ తేదీ నుంచి పన్ను మదింపు జరిగే కాలము వరకూ చెల్లించ తేలిన పన్నుపై సాలుకు 2శాతం వడ్డీ వసూలు చేస్తారని 1961 ఆదాయపు పన్ను చట్టంలో కొత్తగా చేర్చిన 141వ నిబంధన నిర్దేశిస్తున్నది. పైగడువు తేదీలోగా ఆదాయపు జాబితాను మాత్రము పంపి, దాని ఆధారంగా స్వచ్ఛందంగా పన్నుచెల్లించనివారుకూడ పై విధముగా వడ్డీ చెల్లించవల్సి ఉంటుంది.

.....

స్వాతంత్ర్య చరిత్రకు పీఠికవంటి కాలం

సిపాయి విప్లవానంతర దశాబ్దిప్రాధాన్యం: గిడుగు రామ్మూర్తి శతతమ జయంతి సదస్సులో జోహార్లు

[మా విలేఖరి]

హైదరాబాదు, ఆగస్టు 29

"ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం 1857 లో సంభవించిన అనంతర దశాబ్దంలో భారతదేశము నలుమూలలా భారతీయాత్మ జాగృతమైనట్లు తోస్తుంది. ఆదశాబ్దములోనే భారత స్ఫూర్తిని ప్రతిబింబించే మహామహులు జన్మించారు, మహోద్యమాల్ని నిర్వహించారు" అని ఈ సాయంత్రం వ్యావహారిక భాషోద్యమ నిర్మాత గిడుగు రామ్మూర్తి పంతులకు జోహార్లర్పిస్తూ రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వక్కాణించారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో రాష్ట్రసాహిత్య అకాడమీ ఆధ్వర్యాన గిడుగు రామ్మూర్తి శతతమ జయంతి సదస్సు జరిగింది. శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతవహించారు. అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం చెప్పారు.

1857 నుండి 67 వరకూగల దశాబ్దము భారత దేశంలో మహోన్నత మనీషులు జన్మించిన కాలము. అదిదేశ స్వాతంత్ర్య చరిత్రకు పీఠిక వంటిది. విశ్వకవి రవీంద్రుడా కాలంలోనివాడే. ఆంధ్రప్రదేశ్ వరకే ఆలోచించినప్పటికీ కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం, చిలకమర్తి లక్ష్మీనరసింహం, పానుగంటి లక్ష్మీనరసింహం, నాదెళ్ళ మేధా దక్షిణా మూర్తి, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి పంతులు మున్నగు ఉద్దండులంతా ఆనాటివారే. నాటి మేధావులు గట్టి పట్టుదలతో ఉద్యమాలు నిర్వహించి వాటిని ప్రజోద్యమాలుగా రూపొందించ గలిగారనీ ఆనాటి ఉద్యమాలు రాజకీయమైనవైనా సాంఘిక, సాహిత్య రంగాలకు చెందినవైనా సమాజంలో సుస్థిరమైపోయి జాగృతిని సాధించాయనీ శ్రీ పి. వి. అన్నారు. నాటి ఉద్యమాలకున్న తేజస్సు ఈ నాటి ఉద్యమాల్లో లోపిస్తున్నదని కూడా ఆయన విచారం వ్యక్తపరిచారు.

గిడుగురామ్మూర్తిగారి జీవిత విశేషాల్ని గురించి శాసనలిపి పరిశోధనలకు, సవరభాషాలిపి వ్యాకరణ నిర్మాణానికు ఆయన చేసిన నిరంతర కృషినిగురించి ఆయనకు మారుమూలగిడుగు సీతాపతి సుదీర్ఘంగా వివరించారు గిడుగు రామ్మూర్తిగారి వ్యావహారిక భాషోద్యమపు ప్రాశస్త్యాన్ని గురించి ఆ ఉద్యమపు ఔచిత్యాన్ని గురించి శ్రీ తాపీ ధర్మారావు ప్రసంగించారు. విద్యావిధానపైన ఆంధ్రసాహిత్యపైన వ్యావహారిక భాషోద్యమ ప్రభావాన్నిగురించి శ్రీ తెలికిచెర్ల వెంకటరత్నం ప్రసంగించారు.

గిడుగు రామ్మూర్తిగారి జననతేదీ ఆగస్టు 15 అయినప్పటికీ ఆయన శతజయంతి సభ నేడు నిర్వహించబడింది.

కృష్ణానదీజలాల వివాదంపై మరో కమిషన్

ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో లేదని కేంద్ర మంత్రి కె. ఎల్. రావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కృష్ణానదీ జలాల పంపకం వివాదాన్ని పరిశీలించుటకు మరో కమిషన్‌ను వేసే ఉద్దేశ్యం లేదని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు లోకసభలో తెలిపారు.

మహారాష్ట్ర మరికొన్ని ప్రభుత్వాలు కోరిన విధంగా గుల్వాతి కమిషన్ నివేదికంశాల పరిశీలనకు మరో కమిషన్‌ను వేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? అని ప్రొఫెసరు రంగా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ డా॥ రావు పై విధంగా సమాధానమిచ్చారు.

గుల్వాతి కమిషన్ రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి సంతృప్తి కరంగా ఉన్నదా? దానితో దాని పై నిర్దిష్టమైన చర్యల ప్రభుత్వం ఎప్పుడు తీసుకుంటుందని గూడా ప్రశ్నించారు శ్రీ రంగా.

మరో కమిషన్ నియమించే ఉద్దేశ్యము లేదని మంత్రి డాక్టరు కె. ఎల్. రావు చెప్పారు.

తొలుత శ్రీమతి విమలాదేవి వేసిన ప్రశ్నకు డా॥ రావు సమాధానమిస్తూ పూర్వ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి ఈ నదీ జలాల వివాద పరిష్కారానికు చేసిన ప్రతిపాదనల ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయన్నారు.

మద్రాసు నగరపు నీటి అవసరాలకై 15 మిలియన్ క్యూబిక్కు అడుగుల నీరు వదలడానికి తన ఆమోదాన్ని తెలిపిన మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించడం లేదా అన్న ప్రశ్నకు ప్రస్తుతపు కాలువ ద్వారా పదిహేను మిలియన్ల క్యూబిక్కు అడుగుల నీరును మద్రాసు ప్రభుత్వం తీసుకొనడంలో తన అభ్యంతరం లేదని తెలియ పరిచినదని మంత్రి వివరించారు.

మంజీరామధ్యంలో చిక్కుపడ్డ పశువుల కాపర్లు

డకోటా విమానం ద్వారా ఆహారం సప్లయి. శాసన సభ్యురాలు శ్రీమతి లక్ష్మీదేవి పూనిక

హైదరాబాదు, ఆగస్టు 29

వరద ఉధృతంగా పరవళ్ళు తొక్కుతున్న మంజీరా మధ్యలో ఒక గుట్ట మీద చిక్కుపడిపోయి గత ఆరుదినాలుగా ఆహారం లేక చిక్కిన 9 మంది పశువుల కాపర్లకు, వేలు విమానము ద్వారా వారసదినాలకు సరిపడే ఆహారము పొట్లాలు అందజేయబడ్డాయి.

మెదక్ జిల్లా [illegible] తాలూకాలోని ఈ [illegible] అను ఈ చిన్న గుట్టమీద పశువుల్ని మేపుకోడానికి ఈ కాపర్లు వెళ్ళారట. అకస్మాత్తుగా వెల్లువచ్చిన ఈ గుట్టచుట్టూ మంజీరా వరదనీరు ఆవరించింది. పశువులతో పాటు వారక్కడ చిక్కుపడిపోయారు.

నిన్న [illegible] ఎం. ఎల్. ఏ శ్రీమతి లక్ష్మీదేవి జిల్లాపరిషత్తు సమావేశానికి హాజరుగా పరిషదధ్యక్షుడు శ్రీ [illegible] రెడ్డి, కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి, మంజీరా మధ్యంలో చిక్కుపడిన పశువుల కాపర్ల స్థితిని తెలిపారు. వెంటనే ఆమె హైదరాబాద్ వచ్చి పశువుల కాపర్ల దుస్థితిని భర్త రాజా రామచంద్రారెడ్డికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్‌కు తెలియజేశారు. విమానము ద్వారా ఆహారం వారికి అందజేయాలని సూచించారు. ఆమె తన ఇంటనే చపాతీలు ఇతర ఆహార పదార్థాలు తయారు చేసి పంపించారు సిగరెట్లు కూడా సప్లయి చేయబడ్డాయి.

ఆహారపు పొట్లాలు వేటి ఉదయం ఒక ఐ. ఎ. ఎఫ్. డకోటా విమానంలో పంపబడి 9 గంటలకు ఆ పశువుల కాపర్లున్న ప్రదేశం మీద వదల బడ్డాయి. వారా ఆహారాన్ని అందుకొని ఆత్రముగా స్వీకరించడాని ఒడ్డున ఉన్న అనేక మంది ప్రజలు చూశారు.

భర్తీగాని రిజర్వుపదవుల కొనసాగింపు రాజ్యాంగ విరుద్ధం

సుప్రీం కోర్టు మెజార్టీ న్యాయమూర్తుల తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు29

ప్రభుత్వోద్యోగాల్లో షెడ్యూల్డు కులాలవారికై కేటాయించిన పదవులను ఆయేడు సరైనవారు లభించనందున నింపకుండా మరుసటి సంవత్సరానికి కూడా కొనసాగించే నిబంధన రాజ్యాంగ వ్యతిరేకమని నేడు సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

కేంద్ర సెక్రటేరియట్ సర్వీసులో నాన్‌గ్రేడ్ అసిస్టెంటుగా ఉన్న శ్రీ టి. దేవదాసన్ అనునాతని రిట్ దరఖాస్తును అంగీకరిస్తూ సుప్రీంకోర్టు ఈ మెజార్టీ తీర్పును నేడు జారీచేసింది. నల్గురు న్యాయమూర్తుల్లో ముగ్గురు తీర్పును ఆమోదించారు. ఒకరు అంగీకరించలేదు.

రాజ్యాంగంలోని 16 (1) నిబంధన ప్రకారం భర్తీచేయబడని షెడ్యూల్డు కులాల పదవుల ఖాళీలు మరుసటి సంవత్సరానికి కొనసాగించడం అక్రమమనీ చెల్లదనీ తీర్పునుచదివిన న్యాయమూర్తి ముధోల్కర్ తెలిపారు. ఆయన ఒక ఉదాహరణ కూడా పేర్కొన్నారు. రెండేళ్లలో వంద ఖాళీలు భర్తీ చేయాల్సిఉండగా షెడ్యూల్డు కులాలు తెగలకుగాను 36 సీట్లు కేటాయిస్తారు. సరైనవారు లభించనందున ఆఖాళీలు మూడో సంవత్సరానికి కొనసాగించేట్లయితే మూడో సంవత్సరములో కేటాయించే 18 సీట్లతో కలిసి ఆయేడాది నింపవలసిన ఖాళీలకు 54 సీట్లు షెడ్యూల్డు కులాలవారికే కేటాయింపై పోతాయన్నమాట. మూడో ఏడాది ఖాళీలు 50 మాత్రమే అయినట్లయితే ఖాళీల కొనసాగింపు నిబంధన ద్వారా అందులో 45సీట్లు అంటే 90 శాతము షెడ్యూల్డు కులాల వారితోనే నింపాల్సి రాగలదన్నమాట. బాలాజీ కేసు సందర్భముగా విద్యాసంస్థలలో సగముకన్న ఎక్కువ సీట్లు షెడ్యూల్డు కులాలకు కేటాయించడం అక్రమమని రాజ్యాంగము 15 (4)కు ఉల్లంఘన అనీ తీర్పివ్వబడింది. ఆతీర్పు 16 (4) నిబంధనకు కూడా చెల్లుతుందని న్యాయమూర్తి అన్నారు.

దీపక్, మోదరాబాద్, అంజలి, సికిందరాబాద్ మరియు రాంధ్రాలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

ఉన్మాదియైన ఉత్తమ చిత్రకారునికి పునర్జన్మ నిచ్చిన అపూర్వ యువతి గాథ!

శ్రీపాదఆర్ట్ పిక్చర్స్ పునర్జన్మ జైవయుగ

నిర్మాత: ఎవి.సుబ్బారావు దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ

రెండు థియేటర్లలో రోజు 4 ఆటలు

విషాన్నంతిని ఆరుగురి మృతి

రాజ్‌కోట్, ఆగస్టు 29

వెరావాల్‌కు ఆరుమైళ్ళదూరంలో గల నవాపోగ్రామంలో విషాన్నంతిన డమువల్ల ఆరుగురు చనిపోయారు. వీరంతా ఒక కుటుంబ సభ్యులు. మధ్యాహ్న భోజనంతర్వాత వీరంతా జబ్బుపడి ఆస్పత్రిలో చేర్చకమునుపే చనిపోయారు. ఈ ఆహారం తినిన పథ్నాలుగేళ్ళబాలుడు ఆరోగ్యంగా ఉన్నాడు. వైద్యచికిత్స జరుగుతున్నది.

బాలికలకు వాలీబాల్లో శిక్షణ

(గోలకొండపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 29

హైదరాబాదులో వాలీబాల్ శిక్షణ క్యాంపును రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యములో ప్రత్యేకము బాలికలకై శిక్షణ ఇచ్చుటకు నారాయణగూడ ఆంధ్రబాలికోన్నత పాఠశాల, రాజబహద్దూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలలో నిర్వహించబడునని ఈ క్యాంపులో ఆంధ్ర బాలికోన్నత పాఠశాలలో శ్రీయుతులు రామచంద్రారెడ్డి, శ్రీ రమేష్ లు మహిళా కళాశాలలో శ్రీ యల్. వెంకటరామిరెడ్డి శిక్షణ ఇస్తున్నారు. ఈ క్యాంపులు మూడు నెలలు నిర్వహించబడుతాయి.

13 వ వారం!

ఆర్. సి. తల్వార్స్:

ఏక్ దిల్ సౌ అఫ్సానే

సంగీతం:- శంకర్ జైకిషన్

తా: రాజ్ కపూర్, వహీదా రెహమాన్, లలితాపవార్.

అశోక్-హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

5 వ వారం!

రీగల్-బారంగాబాద్

మరియు నేటి నుంచి

శ్రీశాయ్‌టాకీస్-దిలారం

—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం

ప్రణయజ్వాల చేబూని ఆశామయ జగత్తులోకి

ఒక ముందంజ...భవిష్యత్తుకు కాగడా....ఈ చిత్రం!

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచిరోజులు వస్తాయి

తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి.

సాగర్ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-45, 6-00, 9-30

4వ వారం లక్ష్మి-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

శోభకృత్ సం॥ భాద్రపద శు॥ ఏకాదశి తె 5-33 మూల ఉ 6-23 ఉ॥శే వ 6-23 వరకు సా వ 4-30 మొ: 6-11 వరకు (శాలివాహన శకము: 8-6-1885. 30-8-1963 శుక్ర వారము

"జ్ఞానమును గర్మమును రెంటి సంగమంబు నిష్ఠలుగ మోక్షవిదులు వర్ణింతు రాత్మ శాస్త్రములుగని మద్గురు శాసనంబు సుగమ పథము తృతీయంబు సూవె యబల."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

30 ఆగస్టు 1968

శుక్ర వారము

మన దేశములో ఆంగ్ల విద్యా ప్రమాణాలు

—(o)—

మన దేశములో గడచిన కొన్ని సంవత్సరాల యందు విద్యా ప్రమాణాలు అన్ని విషయాలలోను పడిపోయిన సత్యము విద్యారంగముతో యేకొంచెము పరిచయము ఉన్నవారికైనను బాగుగా తెలిసియే యున్నది. ముఖ్యముగా ఆంగ్ల విద్యా ప్రమాణాలు చాలమట్టుకు పడిపోయిన సత్యము యీనాటి పట్టభద్రుల యోగ్యతలను పరిశీలించు అవకాశముకల వారందరికిని స్పష్టముగా తెలిసినసంగతి. ఉన్నత విద్యా ప్రయోజనాల దృష్ట్యా, సాంకేతిక వృత్తి విద్యావసరాల దృష్ట్యా, అంతర్జాతీయ విజ్ఞాన సాధన ఆవశ్యకత దృష్ట్యా ఆంగ్ల విద్యాప్రమాణాలను పెంచవలసిన అవసరము స్పష్టముగా కనపడుచున్నది. నాలుగు రోజుల క్రింద లోకసభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకుసమాధానముయిచ్చుచు విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి యీ విషయమై కేంద్ర ప్రభుత్వము తీసికొనుచున్న చర్యలను వివరించినారు. కాని యీ వివరణ సంతృప్తికరముగా లేదు ఆంగ్ల విద్యా ప్రమాణాల అభివృద్ధికి, విద్యామంత్రి గారు తెలిపిన దానికన్న యెక్కువ శ్రద్ధ తీసికొనవలసి యుండును.

1955 సంవత్సరములో పండిత హృదయనాథ్ కుంజ్రూ గారి అధ్యక్షతన ఆంగ్ల విద్యా ప్రమాణాల అభివృద్ధి సమస్యలను పరిశీలించుటకు ఒక కమిటీ నియమింపబడినది. ఈ కమిటీ కొన్ని సూచనలు గావించినది తరువాత ఆంగ్ల భాష అధ్యాపకుల సమావేశ మొకటి జరిపి, అందులో యీ సూచనలను బలపరచుట జరిగినది. విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ యీ సూచనల దృష్ట్యా విశ్వ విద్యాలయాలలో ఆంగ్లబోధన ప్రమాణాల అభివృద్ధి సమస్యను పరిశీలించుట కొరకు యీ మధ్య మరొక సంఘమును నియమించినది. ఈ సంఘము నివేదిక యింకను సిద్ధముకాలేదు. ఫోర్డు ఫౌండేషన్ మరియు బిటిష్ కౌన్సిల్ సహకారముతో హైదరాబాద్‌లో ఒక ఇంగ్లీషు విద్యా సంస్థ నెలకొల్పబడినది ఇంగ్లీషు బోధనలో ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చుట యీ సంస్థ ముఖ్యోద్దేశము. దక్షిణ రాష్ట్రాలు సమష్టిగా బెంగుళూరులో యిటువంటి సంస్థను మరొక దానిని నెలకొల్పినారు. ఉత్తర దేశములో కొన్ని రాష్ట్రాలు యిటువంటిసంస్థలను నెలకొల్పినవి. కాని వీనిని పరిశీలించినప్పుడు, మన అవసరాల దృష్ట్యా యీ మార్గమున యింకను యెక్కువ శ్రద్ధ తీసికొనవలసి యుండునని స్పష్టమగుచున్నది. కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ యిప్పటివరకు యీ విషయములో చేసిన కృషి సంతృప్తికరముగా లేదని చెప్పవలసి యుండును. భవిష్యత్తులో నైనా తగు శ్రద్ధను దీసికొనుట జరుగగలదని ఆశించుచున్నాము.

ఆంగ్ల విద్యా ప్రమాణాలు మన దేశములో పతన మగుటకు కారణాలలో ప్రస్తుతము పాఠశాలలలో ఆంగ్ల విద్యాబోధనకు తగినంత సమయము యీయకపోవుట ఆంగ్ల విద్యా బోధన కొరకు సుశిక్షితులైన ఉపాధ్యాయులు లేకపోవుట మాతృభాషల ద్వారా ఉన్నత పాఠశాలలలో విద్యాబోధన జరుగుట ప్రధానమైనవి. ఈ పరిస్థితిని గుర్తించి ఆంగ్ల విద్యా బోధన ప్రమాణాలను అభివృద్ధి చేయుటకు కావలసిన చర్యలను తీసికొనవలసి యుండును. ఆంగ్ల భాషకు సంబంధించిన పాఠ్య ప్రణాళికను మన అవసరాలకు అనుగుణముగా సవరించ వలసి యుండును. ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖలు ఆలోచించి, అవసరమయిన మార్పులను పాఠ్యప్రణాళికలో చేయవలసి యుండును. ఆంగ్ల విద్యా బోధన ప్రాథమికదశ నుండియే ప్రారంభము కావలసియుండును. ఇందువలన ఆంగ్ల భాషా ప్రమాణాలు అభివృద్ధి చెందగలవు. ఈ మార్గములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకమైయున్నది. ప్రాథమిక దశలోనే ఆంగ్ల భాషా బోధన మొదలుపెట్టవలెనని యీమధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించినది. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రివర్యులు ఆంగ్లభాషకు ప్రాథమిక సెకండరీ విద్యా దశలో ఉండవలసిన స్థానమును గూర్చి తమ అభిప్రాయాలను బహిరంగముగా ప్రకటించి యున్నారు. ఈ అభిప్రాయాలు మిక్కిలి సమంజసముగా నున్నవి. ఈ అభిప్రాయాలకు అనుగుణముగా ఆంగ్ల విద్యా ప్రమాణాలను అభివృద్ధిచేయుట జరుగగలదని ఆశించుచున్నాము.

విద్యతోపాటు విజ్ఞానం అవసరం

శ్రీ మద్దూరు సుబ్బారెడ్డిగారి వివరణ

[మా. వి.]

కర్నూలు, ఆగస్టు 29

"దేశపురోభివృద్ధికి విద్యతోపాటు విజ్ఞానము ముఖ్యముగా వుండాలని నిన్న వినాయకచతుర్థి దినమున జిల్లా లోకల్ బోర్డు వారి స్త్రీలు బాలికలకోసం యేర్పాటు చేసిన గ్రంథాలయమును ప్రారంభిస్తూ జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.) పై విధంగా తెలిపారు.

పై గ్రంథాలయము "బి" క్యాంపులో యేర్పాటు చేయబడినది. ఈ సందర్భంలో యేర్పాటు చేసిన బహిరంగసభకు స్థానిక గర్ల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ కుమారి పంకజం అధ్యక్షత వహించారు. బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి లక్ష్మీదేవి ముఖ్యంగా గ్రంథాలయాలలో విజ్ఞానానికి పనికివచ్చే ఆధ్యాత్మిక, వ్యవసాయ, వైద్య, చారిత్రాత్మక కుటుంబానికి ఉపయోగపడే గ్రంథాలుండాలి గాని, కేవలం విద్యేదానికి అసహ్యమయిన నవలలు, డిటెక్టివులను వుంచరాదని తెల్పారు.

యింకా తదితరులు మాట్లాడినారు.

ఆగిపోయిన గుండె మళ్ళీ పనిచేస్తుందా?

ఎలుకల, కుక్కల, గుండెలపై ప్రయోగాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

దేహంలో "గుండె హృదయం క్లిష్టమైన కేంద్ర స్థానంలో వుంది. కారణంగా వైద్యులకు, శాస్త్రవేత్తలకు దాని పరీక్ష చేయటం ఒక సమస్యగా అయింది. అయితే దినదినాభివృద్ధి చెందుతున్న వైద్య శాస్త్రం ప్రజలకు గుండెను విపులంగా పరీక్షచేసే అవకాశం కల్గించింది. హార్టు కాథెటర్ అనబడే హృదయ నాళము రబ్బరు ట్యూబ్‌ను గుండెలోనికి పంపించి, లోపల ఏం జరుగుతున్నదీ కళ్లారా చూసి తెలుసుకోవచ్చు. సాంకేతిక విజ్ఞానం ప్రబలంతో ఈ కాథెటర్లకు మానోమీటర్ రక్తపు తీవ్రతను తెలిపే పరికరంను మరితర పరికరాలను జోడించి, గుండెను గురించి తెలుసుకునే అవకాశాలు ఎక్కువయ్యాయి. కొన్ని విభిన్న ద్రవాలను గుండెలోకి పంపి. వాటిప్రసరణను ఎక్స్‌రేద్వారా పరీక్షిస్తూ కొన్ని కొన్ని విషయాల్ని తెలుసుకో గల్గుతున్నారు. జీవించివున్న గుండె కండరాన్ని గురించిన జీవ రసాయనిక పరిశోధనలు వివిధ కేంద్రాల్లోను జరుగుతున్నాయి. వీటి ఫలితాలు గుండె జబ్బులకు చికిత్స చేయటం మరింత సులువును చేయగలవు.

దేహంనుండి వేరుచేయబడిన గుండెను గురించి తెలుసుకోవాలంటే, పైచెప్పిన పరిశోధనలకు తోడు, గుండెలోని భాగాలు, వాటి యథార్థ కార్యకలాపాలను గురించి పూర్తిగా తెలుసుకోవటం అవసరం. కుక్కల, ఎలుకల దేహాలనుండి వేరుచేయబడిన గుండెలపై పరిశోధనలు జరపటానికి ఆమ్‌స్టర్‌డామ్ విశ్వవిద్యాలయంలో, ప్రొఫెసరు డిర్కిడర్రర్ అధ్వర్యాన వివిధ రీతులను అభివృద్ధిపరచటం జరుగుతున్నది. దేహంనుండి గుండెను వేరుచేసి, దాన్ని సజీవంగా పుంచాలంటే ఎన్నెన్నో సమస్యల్ని ఎదుర్కోవాల్సొస్తుంది. మొదట గుండె నిరంతరం ఆగకుండా పనిచేయటానికి ద్రవ ప్రసరణ కావాలి. అయితే దీనికోసమని ప్రత్యేకంగా తయారు చేయబడిన ద్రవానికి అంతం ద్రవపీడన కల్గి లేదు. అందుకని అల్బుమిన్, రక్తం, హీమోగ్లోబిన్‌లను ఆ ద్రవంలో మిశ్రం చేయటం జరిగింది. కాని ఫలితం సుముఖంగాలేదు. అందువలన వేరు వేరు ద్రవాలపై పరిశోధనలుజరిపి, చివరకు ఎసిటి ఎసిటిక్ యాసిడ్‌ను ఉపయోగించారు. దీన్ని హృదయంలోని కి పంపించిన తర్వాత గుండె ఒక్కసారి ఆగిపోయి కూర్చున్నది. కాని గుండె దడను ఇతర వివరాలనుచూపే ఎలక్ట్రోకార్డియోగ్రామ్ మాత్రం నిశ్చలంగా ఏమీ జరుగనట్లు తన పనిచేసుకు పోసాగింది. అంటే గుండె పనిచేస్తున్నట్లే అది చూపింది. ఒక్క అరనిముషమైన తర్వాత గుండె తన ధర్మాన్ని పునః ప్రారంభించింది. అది అంతకుముందు ఆగిపోయిందనటానికి ఆనవాలేలేదు. ఇవిలావుంటే, గ్లాస్ ట్యూబుల స్థానంలో ప్లాస్టిక్ వాటిని వాడటంతో మరో ఇబ్బందే వచ్చిపడింది. గుండెలోకి పంపిన ద్రవంలో ఈ ప్లాస్టిక్ ట్యూబ్ తన అణువులను మిశ్రం చేయటంవలన గుండెకు నష్టమే వాటిల్లింది.

ఎలుకల గుండెలను వాటి దేహాలనుండి వేరుచేసి, జరిపిన పరిశోధనల వలన, గుండెను పనిచేయించే కీలకమేమిటో తెలుసుకునే అవకాశాలు కల్గాయి. ఈ ఫలితాలమీద ఆధారపడే ఆగిపోయిన గుండెలను మళ్ళీ పనిచేయించటానికి పరిశోధనలు జరుగుతున్నాయి. మానవ గర్భంలో మూడు నెలల పిండం చనిపోయినప్పుడు ఆ పిండాన్ని వెలికిలాగి, దాని తాలూకు ఆగిపోయిన గుండెపై ప్రయోగాలు చేస్తున్నారు. అందువలన గుండె క్రింది భాగంపై పరిశోధనలుచేసే అవకాశం లభించింది. నేరుగా మానవ హృదయాలను వెతికితీసి, ప్రయోగాలు చేయటానికి కొంతకాలమే పట్టుంది. అది అంత సులభంకాదు. కాని ప్రస్తుతం ఎలుకల కుక్కల గుండెలపైన మానవ పిండాలపైన జరుగుతున్న ప్రయోగాలు, హృదయంపై శస్త్ర చికిత్సలను సులువును చేయటమే గాకుండా, ఆగిపోయిన గుండెలను మళ్ళీ పనిచేయించటానికి దారి చూపగలవని నమ్మకాన్ని గల్గించాయి.

పొటాసియం గనిలో ప్రేలుడు

మొవాబ్, ఆగస్టు 29

నిన్న ఇక్కడి పొటాసియం గనిలో జరిగిన ప్రేలుడువల్ల ముగ్గురు చనిపోయారని 18 మంది గనిలో చిక్కుకొని పోయారని తలచబడుచున్నది. వీరిలో మొత్తం 25 మంది ప్రేలుడు సంభవించిన సమయంలో పనిచేస్తూ ఉండిరట.

యెమెన్ సరిహద్దులలో ఘర్షణ

అమ్మాన్, ఆగస్టు 29

యెమెన్ సరిహద్దులలో జరిగినఐదు గంటల తీవ్రపోరాటంలో 41 మంది ఈజిప్టు సైనికుల రాయల్ యెమెనిస్టు దళాలు చంపాయని మరో 53 మంది ఈజిప్టుసైనికులు గాయపరచబడినారని మక్కా రేడియో గతరాత్రి ఒకవార్తను ప్రసారం చేసింది.

కారంచేడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

(స్వ. వి)

కర్నూలు, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కర్నూలుజిల్లా ఆస్పరి పంచాయతీసమితి ప్రాంతములోని కారంచేడు గ్రామములో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి స్వాగతం తెల్పారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

తర్వాత డోన్ తాలూకా ప్యాపలి గ్రామంలో పేదవిద్యార్థుల విద్యా సంస్థ కార్యాలయ భవనాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి ప్రారంభము చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ఎం. ఎల్. సి) అధ్యక్షత వహించారు డోన్ పంచాయతీసమితి అధ్యక్షుడు. శ్రీ కె. వెంకటశెట్టి (ఎం. ఎల్. సి.) శ్రీ బి. ఎస్. రామకృష్ణారెడ్డి కూడా పాల్గొన్నారు.

పాకిస్తాన్-చైనావిమాన ఒప్పందము

కరాచి, ఆగస్టు 29

చైనా-పాకిస్తాన్‌లు విమాన ఒప్పందంపై నేడు సంతకాలు చేసుకున్నాయి. పాశ్చాత్య సైనిక కూటమిలో ఉన్న దేశంలక కమ్యూనిస్టు రాజ్యంతో ఇట్టి ఒప్పందాన్ని చేసుకోవడం ఇదే మొదలు.

గోదావరి వరద నీరు పెరుగుదల

రాజమండ్రి, ఆగస్టు 29

ధవళేశ్వరం ఆనకట్టవద్ద గోదావరి వరద నీటిమట్టం మరో రెండడుగులు పెరిగినది. ఇప్పుడు 12 అడుగులు నీటి మట్టం ఉండగా బైపాస్ బ్రిడ్జివద్ద 57.8 అడుగులున్నది.

తైకల్ గ్రామంలో ఇరువర్గాలమధ్య ఘర్షణ

అలెప్పి, ఆగస్టు 29

ఇక్కడికి 14 మైళ్ళదూరములో పెర్లవద్దగల తైకల్ గ్రామంలో క్రైస్తవులు ఇతర మతస్తులుకొట్లాడుకొనడంలో 11 మంది గాయపడినారు, వీరిలో ఇద్దరిస్థితిఆందోళనకరంగాఉన్నది ఆయుధాలనుగూడా ఇరువర్గాలవారు ఉపయోగించుకున్నారని తెలుస్తున్నది.

కర్నూలులో అధిక వర్షాలు

కర్నూలు, ఆగస్టు 29

కర్నూలు పట్టణంలో గత వారం నుండి అధికవర్షాలు కురియడం వల్ల మొన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కార్యక్రమాలుతా సక్రమంగా జరుగవని కర్నూలు ప్రజలంతా చాల ఆందోళన పడినారు. కాని భగవంతుని కృపవల్ల మొన్నటి రోజున వర్షం పడనందున ఎట్టి అంతరాయాలు కలుగలేదు తిరిగి నిన్నటి రాత్రినుండి వర్షాలు ప్రారంభమైనవి.

కర్నూలు పట్టణ మంచినీటి అవసరాలు

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

(మా.వి)

కర్నూలు, ఆగస్టు 29

"కర్నూలు పట్టణంలో మంచినీటి కొరతను తీర్చుటకు ఆంధ్రప్రభుత్వము పరిశీలిస్తుందని" మొన్న కర్నూలు పురపాలక సంఘ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపనచేసిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పైవిధంగా తెల్పారు.

ముఖ్యమంత్రి శ్రీనీలంసంజీవరెడ్డి, శాసన సభాపతి శ్రీ బి.వి సుబ్బారెడ్డి, ప్రణాళికామంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మున్సిపల్ ఆఫీసు దగ్గరికి రాగానే పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య స్వాగతం తెల్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వేదోక్తంగా కార్యాలయ భవన శంకుస్థాపనను చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన బహిరంగసభకు శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

తర్వాత పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య స్వాగతం తెల్పుతూ "కర్నూలు పట్టణలో నీటికొరత కలదని అందుకు ప్రభుత్వం దాదాపు 7 లక్షలు మంజూరు చేయవలసి దిగా కోరినారు.

పిమ్మట ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య ఉపన్యసిస్తూ కర్నూలుపట్టణాభివృద్ధికి ముఖ్యమంత్రి కారణమని శ్రీ సంజీవరెడ్డి పరిపాలనా దక్షతవల్లనే ఆంధ్రప్రదేశ్ అన్నివిధాల అభివృద్ధి పొందుతున్నదని తెల్పారు.

తర్వాత శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కర్నూలు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య ఎన్నికానంతరం పురపాలక సంఘసభ్యులు, అధికారులు పరస్పర సహకారాలతో పట్టణాభివృద్ధికి కృషిచేస్తున్నదులకు కొనియాడుతూ కర్నూలులో మంచినీటి కొరతనుతీర్చుటకు ప్రభుత్వము తోడ్పడాలని తెల్పారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగత ప్రసంగానికి సమాధానమిస్తూ "నేడిక్కడికి వెళ్ళినా ప్రతిపల్లెపట్టణం తమ గ్రామాలకు కావలసిన ఆవసరాలను అడుగుతూవు టారు. కానిపట్టణ వాసులుకూడాకా సప్తల్లెలను గురించి ఆలోచించాలి. పల్లెల్లో రైతులు నుండి అధికంగా పన్నులు వసూలుచేసి పట్టణాలలో ఖర్చుపెట్టితే వారేమనుకుటారు. కాబట్టి ప్రదేశ్‌లోని పల్లెలు; పట్టణాను అన్ని కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రణాళికలు; పథకాలను వేశాము. మీ అధ్యక్షుడు యువకుడు. కాస్త ఉత్సాహముగా పనిచేస్తున్నందులకు తెలిసి చాల సంతోషము. అయితే మీ అధ్యక్షుడు ఏ పని తలపెట్టినా మిగతా కౌన్సిలర్లు సంపూర్ణ సహకారమివ్వాలి. అప్పుడే పట్టణానికి కాస్త మంచినీటి నులు చేయగలుగుతారు. మంచినీటి కొరత కలదన్నారు; తప్పక ప్రభుత్వము పరిశీలిస్తుంది" అన్నారు.

ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి పుష్పగుచ్ఛములు శ్రీ పి. జి. సత్యనారాయణ చదివిన తరువాత సమర్పించబడినది.

మున్సిపల్ కమీషనర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి వందన సమర్పణ చేశారు.

....

పరిగి ఉన్నతపాఠశాల విద్యార్థిసంఘ ఎన్నికలు

పరిగి, ఆగస్టు 29

ఈమధ్య పరిగి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘ ఎన్నికలు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యములో జరిగి గెలిచిన విద్యార్థులు ఆయా పదవులకు ఎన్నుకోబడినారు.

శ్రీ వి. వెంకటరావు: అధ్యక్షులు
శ్రీ టి పురంధర్: కార్యదర్శి
శ్రీ కిష్టయ్య: సహాయ కార్యదర్శి.

-- —

విఘ్నేశ్వర ఉత్సవములు

హైదరాబాదు, ఆగస్టు 29

(భారతీయ భారతనగరము) లో శ్రీ విఘ్నేశ్వరుని ఉత్సవములు ది 23-8-68 నుండి 27-8-68 వరకు వైభవముగా జరిగినవి. ప్రతిదినము భజన, నాటకాలు మరియు యితరవిధ ప్రదర్శనలు జరిగినవి.

27-8-68 నాటిరాత్రి 8-00 గంటలకు వినాయకుని ఊరేగింపుతీయబడినది. ఊరేగింపులో బాలురచే శ్రీ మహావిష్ణువు, బలిచక్రవర్తి మరియు నారదుని వేషధారణ జరిగినది. దేవతలవేషధారణతో, బాల బాలికల భజనలతో ఊరేగింపు చాదర్‌ఘాట్ చేరుసరికి రాత్రి 11-00 గంటల సమయమైనది. అనంట మూసీనదిలో వినాయకుని నిమజ్జన జరిగినది

ముఖ్యమంత్రి కైరాన్ పై చేసిన ఆరోపణలు

తాము స్వయంగా పరిశీలిస్తున్నామని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

పంజాబ్‌లోని కమ్యూనిస్టేతరప్రతిపక్షాలు ముఖ్యమంత్రి కైరాన్ పై చేసిన ఆరోపణలు, ఆరోపణలకు ముఖ్యమంత్రి ఇచ్చిన సమాధానాలను తాము కొందరు నిపుణుల సహాయంతో పరిశీలిస్తున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరా నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయమందు తెలిపారు. కైరాన్ తన కొడుకుల వ్యాపారం పెరిగేందుకు తన అధికారాన్ని వినియోగిస్తున్నారని ఎ. బి. వాజ్‌పాయ్ చేసిన ఆరోపణలకు పత్రికలు నిదర్శనాలు ఏవీ లేవన్నారు.

కైరాన్ కొడుకులు చాలాసినాభవనాలు కోల్డుస్టోరేజీలను యితర వ్యాపార సంస్థలను సంపాదించారన్న ఆరోపణల తాము విచారిస్తున్నామని అన్నారు ప్రధాని శ్రీమతి. వీరిపై తమకు ఈ వ్యాపారాలన్నీ సక్రమపద్ధతులద్వారాడబ్బుసంపాదించి ఏర్పరచుకున్న వేనని సమాధానంచెప్పిందన్నారు

ప్రతిపక్షాలు ఈ వ్యవహారాన్ని గూర్చి వేసిన పెక్కు అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో మరే పరిస్థితుల్లో గాని తాము ఊహింపగలిగిన తదనుకు పంజాబ్ పరిస్థితులు చెడిపోవని ప్రధాని అన్నారు. పంజాబ్ వ్యవహారాల తాము జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు.

కైరాన్‌పై వచ్చిన ఆరోపణల సోలిసిటర్ జనరల్‌కు నివేదిస్తారా? అన్న ప్రశ్నకు తాము ఎవరికీ పంపదలచడం లేదన్నారు. తామే స్వయముగా పరిశీలిస్తున్నామన్నారు.

ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతికి పంజాబ్ ప్రతిపక్ష నాయకులు అందచేసిన మెమొరాండంలో చేసిన ఆరోపణల తడవ తడవకు ప్రస్తావించారు. దయాభాయి పటేల్ ఈ ఆరోపణల ప్రధాని ఏ ని పుణుల సాయంతో పరిశీలిస్తున్నారో చెప్పగలరా? అని అడిగారు.

ప్రతిపక్షాలవారు ప్రశ్నలువేస్తున్న తీరు మోపిన ఆరోపణలు అవి నిజము కావోనన్న అనుమానానికి దారి తీస్తున్నాయన్నారు ప్రధాని. అట్టి ఆరోపణలు గౌరవనీయులగు సభ్యులు చేయరాదని కాపన్నారు.

కైరాన్‌ను ఆతని అవినీతిచర్యలను ప్రధాని కప్పిపుచ్చ ప్రయత్నిస్తున్నారన్న అభిప్రాయం పంజాబ్ ప్రజలలో కలుగడం లేదా? అని వాజ్ ప్రశ్నించాడు. కాంగ్రెస్ సభ్యులు "లేదు లేదు" అని అరచారు.

సభలో లేని వ్యక్తిపైట్టి ఆరోపణలైనా చేయవచ్చునా? అని దివాన్ చమన్‌లాల్ అభ్యంతరాన్ని సూచించారు.

చైర్‌మెన్: వాజ్‌పాయ్ ఈవ్యవహారాన్ని గూర్చి కేవలం తెలుసుకోవలుస్తున్నారు.

వాజ్‌పాయ్:- అవినీతికి పాల్పడిన ముఖ్యుల కప్పిపుచ్చే ఈ ప్రయత్నము నా కర్థమవడం లేదు.

వాజ్‌పాయ్:- పంజాబ్ ముఖ్యమంత్రి తనకొడుకుల వ్యాపార బాగా పెరిగేలా చేశాడా లేక గడచిన కొన్నేళ్ళలోకోట్లకొలది నోట్లఅచ్చువేశారా? ప్రధాని ఈ వ్యవహారాన్ని విచారించుటకు ఒక జడ్జీని నియమిస్తారా?

ప్రధాని:- ప్రస్తుతానికి ఈఆరోపణలనే పరిశీలిస్తున్నాను. ఇంకుకో లేవ మైనవి ఏమీలేవు.

అబ్దుల్ మని:- కైరాన్ కొడుకులకు ఎనమిది సినిమా థియేటర్లు లేవా? బంగారం దొంగ వ్యాపారానికై పరు తోడ్పడినారని ఆరోపించబడలేదా?

చైర్‌మెన్:- అన్నిఅంశాలు పరిశీలనలో ఉన్నాయి.

—....

కర్నూలులో వినాయక చవితి పూజలు

కర్నూలు, అగస్టు 29

కర్నూలు పురపాలకసంఘ హిందూ బాల, బాలికల పాఠశాలలో అధ్యక్షులు శ్రీ పాలాదిరామయ్య అధ్యక్షతన శ్రీ వినాయక చతుర్థి పూజలు అతివైభవంగా జరిగినవి.

పై పాఠశాల ప్రధానోపాధ్యాయుని ముస్లింగా పుట్టినప్పటికి విద్యార్థులకు విద్య, బుద్ధిని శ్రీ వినాయకుని విఘ్నాలు కలిగించకుండా ప్రతి సంవత్సరం పూజలు చేస్తున్నారు.

శ్రీ వినాయకుని జీవిత చరిత్రను గురించి శ్రీయుతులు డాక్టరు ఎ. కృష్ణారావు, జి. పట్టాభి రామయ్య, ఎస్. సి. లక్ష్మయ్య, జె. లక్ష్మణసింగ్ ఠాకూర్ మాట్లాడినారు.

ఈ సందర్భంలో శ్రీ పి. సి. వెంకటరమణరావు, శ్రీ వి. గంటిగార్లు బాల బాలికలకు మిఠాయి పంచి పెట్టారు.

పట్టణంలో యింకా వివిధ ప్రాంతాలలోను, పాఠశాలలోను శ్రీ వినాయక ఉత్సవాలు అతి వైభవముగా జరుపబడినవి.

ప్రపంచదేశాల ఎగుమతిదిగుమతులు

లండన్, ఆగస్టు 29

కమ్యూనిస్టు దేశాల మినహాయించి ప్రపంచ ఎగుమతులు 1962 లో 5 శాతం అనగా 44200 మిలియన్ పౌండ్లకు పెరిగాయి. దిగుమతులు 47100 మిలియన్ పౌండ్లకు పెరిగినవి. ఈ వివరాలు కామన్ వెల్త్ ఎకనామిక్ కమిటీ వెల్లడి చేసింది.

....—

లేఖావళి

బాలసరస్వతి గ్రంథాలయ సముద్ధరణ ఆవశ్యకత

ఆర్యా!

శ్రీ బాలసరస్వతి ఆంధ్ర భాషా నిలయానికి రాజధాని నగరంగా, జిల్లా పరిపాలనా కాలంనుండి, ఒక ప్రత్యేకస్థానం యేర్పడింది. తెలుగంటే సిగ్గుపడే తెలుగువాళ్ళమని చెప్పుకోడానికి సంకోచిస్తూండే కాలంలో, అనగా సుమారు 45 యేళ్ళకి పూర్వం యీ నిలయం యువకుల్లో జాతీయ భావం, సేవాసక్తి ప్రకోపితం జేసి తద్వారా సారస్వత సేవాపరాయణతో స్థాపింపబడింది. ఆ నాడు ప్రొఫెసర్ తణికెళ్ళ విరభద్రుడుగారి సంపూర్ణ సహకారం లభించడంవల్ల, వారి ఆదేశానుసారం కార్యక్రమాలు నిర్విరామముగా సాగటంచేత దేశోద్ధారకులు, పానుగంటివారు, లిలకమర్తి' ప్రకాశం పంతులున టి వాళ్ళవల్ల ప్రశంసింపబడిన విషయం నగరవాసులకు నూతనమునాదు.

క్రమంగా అభి[illegible] మచ్చయ్య లింగంశాస్త్రి ఈ నిలయ భవనసౌకర్యం జరిపి చుట్టుపట్టు ప్రజల సారస్వతావసరాలు తీరుస్తూ వుండింది. ప్రజలు అభిమానం, ఆదరణ సంపాదించగలిగినందున ప్రభుత్వం సహాయం, మునిసిపల్ సహాయంతో ప్రజల ధన సహాయం దామాషాగా తెలికి రూపాయలు 400ల నిధరాదాయం సంపాదించుకొంది.

మనసు మైమరపించే నేపాలు ప్రకృతి సౌందర్యం

పాట్నానుంచి ఖట్మాండుకు విమానంలో ఒకగంట ప్రయాణం. దక్షిణం నుంచి లోయలోకి ప్రయాణం చేస్తుంటే, మంచుతో దట్టంగా కప్పబడి ఆకాశాన్నంటుకున్న హిమాలయ శిఖరాలు కన్పిస్తాయి. కొంత సమయం దాటగానే, ఖట్మాండూ కివార్లలోని గౌచార్ విమానాశ్రయం రానే వస్తుంది. కొంది క్షణాలలోనే నేపాలు ప్రకృతి రామణీయకత కళ్ళకు కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది.

సహజ సౌందర్యం

ఖట్మాండూ నగరంతో మీకు పరిచయం వుంటే అతిముఖ్యమైన స్థలాలను మీరు తృటిలో గుర్తించవచ్చు. పవిత్రమైన బాగ్‌మతీనది హిందూ, బౌద్ధ దేవాలయాలు 19వ శతాబ్దంలో ఫ్రెంచి పద్ధతిలో నిర్మించబడిన శ్వేతవర్ణ రాజభవనాలు, నేపాలు ప్రభుత్వ కార్యదర్శి కాలయంగల వెయ్యిగదులు సింఘా దర్బార్ మొదలైనవి కన్పిస్తాయి. సుందర కళాఖండాలు వంటచేలు, ఆసుందర ప్రకృతి దృశ్యాలమధ్య ఈ విమానాశ్రయం.

ఖట్మాండూ సముద్రమట్టంపైన 1400మీటర్ల ఎత్తు. ఖట్మాండూ జనాభా 105,000. ఖట్మాండూ చరిత్రలో కెక్కినప్పటి నుంచీ ప్రపంచ దృష్టి దానిపై బడింది.

వైవిధ్యంతో కూడిన సౌందర్యం

నేపాలు వైశాల్యం 141,000 చదరపుమైళ్ళు అక్కడ మీకు నచ్చిన శీతోష్ణస్థితి వున్నది. ఆ ప్రాంతం ఉష్ణమండలం నుంచి ఉప ఉష్ణమండల ప్రాంతం వరకూ విస్తరించి వున్నది.

హిమాలయాల దక్షిణ సానువులలో వున్నందున ఎత్తు, పల్లాలనుబట్టి శీతోష్ణస్థితి మారుతూ వుంటుంది. టెరైలో వేసవిఅయితే ఉత్తర ప్రాంతంలో శీతాకాలం. పర్వత ప్రాంతాలలో వర్షాకాలం.

విభిన్న శీతోష్ణస్థితుల ఫలితంగా వృక్ష సంపద దట్టంగా వుండడమో లేక నిప్పచ్చ కావడమో సహజం. అతి దట్టమైన అడవులొకచోట, మంచు పర్వతాల వరకూ విస్తరించివున్న ఎత్తైన పచ్చికబయళ్ళు. లోయలోని బంజరు భూములు ఇదే నేపాల్.

ఎపరెస్టు, కాంచెన్‌గంగా, లొట్సే, మకాలూ, ధవళగిరి, మనాస్లు, అన్నపూర్ణ శిఖరాలు, అన్నపూర్ణ శిఖరం 26,504 అడుగులు నుంచి ధవళగిరి శిఖరానికి 26,811 అడుగులు. సూటిగా ఎగిరి ప్రయాణం చేస్తే 20 మైళ్ళు.

వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ

నేపాలుది ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ. మొత్తం భూమిలో పదవవంతు సేద్యంలో వున్నది. వరి, జొన్న, గోధుమ, మూడెగింజలు, బార్లీ, ఉసము, పొగాకు, పంచదార చెరుకు ముఖ్య పంటలు, మామిడి, అరటి తోటలు కూడా వున్నాయి. పర్వత భూములలో నారింజ, ఆపిల్ పళ్ళు మొదలైనవి పండుతాయి. పొఖారా లోయలో అతి మంచి నారింజలు పండుతాయి.

అటవీ సంపద, జల, విద్యుచ్ఛక్తి సంపదలున్నాయి. ఖనిజ సంపద కొలది అయినా అభివృద్ధికి అవకాశాలున్నాయి. వీటన్నింటిని మించి తెలివైన కష్టపడి పనిచేసే ప్రజలున్నారు. నేపాలీలలో సెవార్లు, ధమంగులు, గురుంగ్‌లు, థాన్, చెత్రేలు, తాకూరు అన్న విభిన్న వర్గాల వారున్నారు.

నేపాలులోని రెండు వర్గాల వారు ప్రపంచ విఖ్యాతి పొందిన వారు. గూర్ఖాలు, షెర్పాలు. గూర్ఖాలు జన్మతః యోధులు. షెర్పాలు పర్వతారోహణ కళలో సిద్ధహస్తులు. వారి సహాయం లేకుండా హిమాలయ పర్వతాలొహక దళం ఏదీ కూడా ముందుకు వెళ్ళలేదు.

మతమంటే నేపాలీలకు విశేషాభిమానం. బౌద్ధమతం, హిందూ మతాల సహజీవనం అక్కడ మీకు కన్పిస్తుంది. ఉత్తరాన బౌద్ధమతం, దక్షిణానహిందూమతం హెచ్చుగా కన్పిస్తుంది. గౌతమబుదుని జన్మస్థలమైన లుంబిని నేపాలులోనే వున్నది. హిందువులకు ఖట్మాండూలోని పశుపతినాథ దేవాలయం అతి ముఖ్యమైనది.

నేపాలీలు స్వాతంత్ర్య ప్రియులు. వారెల్లప్పుడూ ఆనందంగా కళకళలాడుతూ వుంటారు. ఎంతో మర్యాదస్తులు. వారు చిరునవ్వుతో మిమ్మలను ఆహ్వానిస్తారు. సంగీతం, నృత్యం వారికి వెన్నతో పెట్టిన విద్యలు. సాంస్కృతికంగా నేపాలు వారసత్వం తక్కువదికాదు. సహనశక్తివల్ల భిన్నత్వంలో ఏకత్వం సాధించబడింది. జాతీయత ప్రస్ఫుటంగాకన్పిస్తుంది. నేపాలుయొక్క సాహిత్యం, కళలు, యితర వృత్తులు సృజనాత్మక శక్తికి నిదర్శనాలు.

మాయ్పలు కన్పించకుండా మారుతూన్న యీప్రాచీన రాజ్యం స్వాతంత్ర్యానికి పెట్టనికోట, నుపేంద్ర ప్రభువు నాయకత్వం క్రింద నేపాలు సాంఘిక ఆర్థిక పురోభివృద్ధిని సాధిస్తూ, భవిష్యత్ పట్ల విశ్వాసంతో పురోగమిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో రేవుల అభివృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం రేవులను పొగాకు ఎగుమతి కోసం అభివృద్ధి చేయనున్నారా అని లోక సభలో శ్రీ ఇ. మధుసూదన రావు అడిగిన ప్రశ్నకు కేంద్ర షిప్పింగు మంత్రి శ్రీ రాజబహదూర్ యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పెద్దరేవులు మినహాగా యితర రేవులను అభివృద్ధి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదనీ, పొగాకు మొదలైన విడిసరుకుల ఎగుమతికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వాలదేనని చెప్పారు.

పైమూడు రేవుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ తృతీయ ప్రణాళికలో కాకినాడ రేవుకు రూ. 25 లక్షలు, మచిలీపట్నం రేవుకు రూ. 15 లక్షలు, కృష్ణపట్నం రేవుకు రు. 5 లక్షలు కేటాయించారని కూడా శ్రీ రాజబహదూర్ తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర విశ్వవిద్యాలయ స్థాపన గురించి రాజ్యసభలో యీ దేవకీనందన్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి సమాధానం చెపుతూ, కొత్త విశ్వ విద్యాలయాల స్థాపన సంఘం తమ తాత్కాలిక నివేదికలో ఆరు కొత్త విశ్వవిద్యాలయాలను, అందులో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని సిఫార్సు చేసిందనీ, ఆ సంఘం నివేదిక అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడిందనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా తాము కొత్త విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పజాలమనీ, వ్యయం పూర్తిగా కేంద్రప్రభుత్వం భరిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర విశ్వవిద్యాలయంగాని ఫెడరల్ విశ్వవిద్యాలయంగాని నెలకొల్పవచ్చని సూచించినదనీ చెప్పారు.

చమురు శుద్ధికేంద్రాల విస్తరణ

గౌహతి, బారావుని, కోయారీలలోని ప్రభుత్వ రంగం చమురు శుద్ధికర్మాగారాల విస్తరణ తృతీయ ప్రణాళికా కాలంలో పూర్తి చేయడానికి మంజూరు లభించినదనీ కేంద్ర గనులు ఇంధన వ్యవహారాల మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ రాజ్యసభలో శ్రీ సీతారామ్ జైపూరియా ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

ప్రయివేటు రంగానికి చెందిన బర్మా షెల్, ఎస్సో, కాల్టెక్సు చమురు శుద్ధి కేంద్రాలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించడానికి అనుమతి యివ్వబడిందనీ, ఆమూడు కేంద్రాలు మరికొంత విస్తరణకు ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయని ఆయన చెప్పారు.

కొత్తగా అక్షరాస్యులైనవారికి పుస్తకాలు

కొత్తగా అక్షరాస్యులైన వారి ఉపయోగార్థం ప్రచురణ సంస్థల సహకారంతో సమూనా పుస్తకాలను వ్రాయించి, ప్రచురించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. తృతీయ ప్రణాళికా కాలంలో యీపథకంక్రింద హిందీపుస్తకాలు మాత్రమే ప్రచురింపబడతాయి. తృతీయ ప్రణాళికా కాలంలో దాదాపు 12 సమూనా పుస్తకాలు వెలువడగలవు. ఈ పుస్తకం క్రింద స్థూలంగా యీ మూడు వర్గాల క్రింద పుస్తకాలు ప్రచురింపబడతాయి: 1. భారత సాంస్కృతిక వారసత్వం, 2. భారత విజ్ఞానం, 3. ప్రకృతి విజ్ఞానం, భారత సాంస్కృతిక వారసత్వం అన్న వర్గంలో యీయీ విషయాలపై పుస్తకాలు ప్రచురింపవడుతాయి: భారతదేశంలో మతాలు, భారత శిల్పం, భారతవర్ణచిత్రకళ, భారత వాస్తుశిల్పం, సంస్కృత సాహిత్య చరిత్ర.

రెండవ వర్గం క్రింద భారతదేశములో ప్రతీరాష్ట్రాన్నిగురించి ఒక్కొక్కపుస్తకం వెలువడుతుంది. ప్రకృతి విజ్ఞానం శీర్షికలో భారత దేశములోపశులు, భారత పుష్ప సంపద భారత వన్య జంతువులు, భారతదేశపు వృక్షసంపద, ఆధునిక భారతీయ భాషలలో సాహిత్యము, యువజనుల, పరోజనుల సరదా వృత్తులు.

రాజ్యసభలో శ్రీ సీతారామ్ జయపూరియా అడిగిన ప్రశ్నకు సమాధానముగా కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె.ఎల్. శ్రీమాలి పై సమాచారం తెలియచేశారు.

నిర్బంధ ప్రైమరీ విద్య

ఉచిత, నిర్బంధ ప్రయిమరీ విద్య కార్యక్రమాన్ని శీఘ్రతరం చేయడానికి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అదనముగా సహాయము యివ్వాలన్న ప్రతిపాదనను గురించి ప్రభుత్వము యోచిస్తున్నదని విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి రాజ్యసభలో శ్రీ ఆర్. ఎన్. కకాటే అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ ప్రతిపాదనకు సంబంధించిన వివరాలు ఆర్థిక మంత్రిత్వ శాఖ, ప్రణాళిక రచన సంఘంతో కలిసి పరిశీలించబడుతున్నాయని గూడా మంత్రి అన్నారు.

భారత స్కూలు సర్టిఫికేటు పరీక్ష

భారతస్కూలు సర్టిఫికేటు పరీక్షను ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ స్థానిక పరీక్షల సిండికేటు సహకారముతో భారత స్కూలు సర్టిఫికేటు పరీక్షా నిర్వాహక సమితి నిర్వహిస్తుంది. ఈ సమితి 1958 లో స్థాపించబడింది. ఇది 1953 డిసెంబరు లో తొలి పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్షలకు విద్యార్థులను తర్ఫీదుచేసే పాఠశాలలలో బోధనా భాష ఇంగ్లీషు పరీక్ష కూడా ఇంగ్లీషు భాషలోనే జరుగుతుంది. ఈ పరీక్ష కేంబ్రిడ్జి స్కూలు సర్టిఫికేటుపరీక్షకు సమానము (దీనినే సీనియర్ కేంబ్రిడ్జి పరీక్షఅని కూడాఅంటారు.)

రాజ్యసభలో డాక్టర్ ఎమ్. ఎమ్. ఎస్. సిద్దూ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానముగా విద్యామంత్రి డాక్టర్ కె.ఎల్. శ్రీమాలి పై సమాచారము తెలియచేశారు.

అధ్యాపకులకు నీతి సూత్రావళి

అధ్యాపక వృత్తిలోని వివిధదుర్భ్యాసాలను తొలగించడానికి అధ్యాపక సంస్థలు నీతి సూత్రావళిని రూపొందించాలని భారత ప్రభుత్వం కోరుతున్నదనీ, ఈసంవత్సరము మే 29 న న్యూఢిల్లీలో జరిగిన ఆస్ట్రేలియా, న్యూజిలెండు యితర ఆసియా దేశాల ప్రవీణుల సభలో తామా విషయం సూచించానని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

వర్తమాన విశేషాలు

భారతీయ వాణిజ్య నౌకాబల అభివృద్ధి

పూర్వకాలంలో భారత దేశం నౌకా వాణిజ్యంలోనూ, నౌకా నిర్మాణ పరిక్రమలోనూ అతి ప్రముఖ స్థానం కలిగి వుండేది. భారతదేశపు నౌకలు దూర దేశాలకు ప్రయాణంచేసి వర్తకం జరుపుతూ వుండేవి. విదేశ పాలన రావడంతో భారతదేశ నౌకా వాణిజ్యానికి చుక్కెదురైంది. ఈశతాబ్దం ప్రారంభంలోనే జాతీయ వాణిజ్య నౌకల నిర్మాణానికి తిరిగి కొత్తకృషి ప్రారంభమైంది. 1919లో సింధియా నౌకారవాణా సంస్థ నెలకొల్పబడడంతో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.

అయినప్పటికీ భారత దేశానికి తగినన్ని నౌకలు లేవు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు భారత దేశపు నౌకల మొత్తంటన్నేజి 125,000మాత్రమే. 1947లో ఆ టన్నేజి 250,000కు పెరిగింది. ఈకొరతను తీర్చడానికి, జాతీయ షిప్పింగు విధానాన్ని సూచించడానికి ప్రభుత్వం పునర్నిర్మాణ విధాన ఉపసంఘాన్ని నెలకొల్పారు. వచ్చే 5లేక 7సళ్ళలో భారతీయ నౌకల టన్నేజి 20లక్షల టన్నులకు పెరగాలని ఆ ఉపసంఘం 1940లో సిఫార్సు చేసింది. అయితే మన సాధన సంపత్తి దృష్ట్యా అది అతి సాహసోపేతమైన లక్ష్యం.

షిప్పింగు అభివృద్ధి స్వతంత్ర భారత ప్రభుత్వ ముఖ్య విధానాలలో ఒకటి. సముద్ర యానానికి అలవాటుగల మన దేశానికి నౌకాబలం జాతీయ విజయం, జాతీయ ఆర్థిక విధానానికి పట్టుకొమ్మ, వర్తక వాణిజ్యాల అభివృద్ధికి అత్యంత ప్రధానం, అన్నింటికి మంచి ద్వితీయ రక్షణ శ్రేణి వంటిది. కోస్తా వాణిజ్యం సాలుకు 25నుంచి 30లక్షల టన్నులు- జాతీయ నౌకలకే అప్పగించడం అభివృద్ధి చర్యలలో ముఖ్యమైనది.

భారతీయ కంపెనీలలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించడానికీ, వాటి కార్యకలాపాల విస్తరణను ప్రోత్సాహించడానికీ, 1950 మార్చిలో ఈస్టరన్ షిప్పింగు కార్పొరేషను స్థాపనను భారత ప్రభుత్వం ప్రోత్సహించింది. 1956లో అది పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంగల సంస్థ అయింది. 1956 జూన్‌లో వెస్ట్రన్ షిప్పింగు కార్పొరేషను లిమిటెడు పూర్తిగా ప్రభుత్వం యాజమాన్యం క్రింద ఏర్పాటు చేయబడింది. 1961అక్టోబరులో వెస్టరన్ షిప్పింగు కార్పొరేషను, ఈస్ట్రన్ షిప్పింగు కార్పొరేషనులను విలీనంచేసి షిప్పింగు కార్పొరేషను ఆఫ్ ఇండియా లిమిటెడు అన్న సంస్థ అవతరించింది.

భారత షిప్పింగు కార్పొరేషనుకు యిప్పుడు 27నౌకలున్నాయి. వాటి మొత్తం టన్నేజి 201,869 టన్నులు. ఆనౌకలు భారతదేశపు కోస్తాలోనూ, ఆస్ట్రేలియా, జపాన్, మలయా, తూర్పు ఆఫ్రికా, పోలెండు,నల్లసముద్రం, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికాలకు వాణిజ్య సరుకులను రవాణా చేస్తున్నాయి.

విశాఖపట్టణంలోనిహిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం 1952లో ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు వచ్చింది. ఈకేంద్రం నౌకా నిర్మాణక కలాపాలను క్రమంగా విస్తరింప చేసింది.

ప్రభుత్వ రంగంలో నౌకల నిర్మాణానికితోడు ప్రయివేటు కంపెనీలు నౌకలను సేకరించడానికి ప్రభుత్వం ఋణాలు యిస్తున్నది. తొలి ప్రణాళికా కాలంలోరూ 24కోట్లు, ద్వితీయ ప్రణాళిక కాలంలోరూ 15కోట్లు అవిధంగా ఋణాలు యివ్వబడ్డాయి. నౌకా వాణిజ్యానికి సంబంధించిన అన్ని విషయాలలోనూ ప్రభుత్వానికి సలహా యివ్వడానికి 1958 నౌకా వాణిజ్య చట్టంక్రింద ప్రభుత్వం జాతీయ షిప్పింగు బోర్డును నెలకొల్పారు. తృతీయ ప్రణాళికా కాలంలో భారత దేశ నౌకల మొత్తం టన్నేజి 14,00,000టన్నులకు పెరగాలనీ, దందుకు కొత్త నౌకల సేకరణకు రూ 105కోట్లు కేటాయించాలని ఆబోర్డు సిఫార్సు చేసింది. అయితే ప్రణాళికారచనా సంఘం టన్నేజిని 11,00,000టన్నులకూ, ధనం కేటాయింపును 51 కోట్లకూ తగ్గించింది.

కొంతమంది నౌకా కంపెనీల యజమానుల చొరవ, సాధన-సంపదల కారణంగా, ప్రభుత్వం నుంచి ఎట్టి ధన సహాయం, కొన్ని సందర్భాలలో విదేశ మారక ద్రవ్యం విడుదలను సైతం కోరకుండానే భారత నౌకల మొత్తం టన్నేజి 1962 డిసెంబరు ఆఖరుకు 11లక్షల టన్నులకు పెరిగింది. అంటే 15 ఏళ్ళలో అది నాలుగు రెట్లు అయింది. అందులో మొత్తం 3.69లక్షలటన్నేజిగలనౌకలకోస్తా వాణిజ్యానికీ, మిగిలినవి విదేశ వాణిజ్యానికీ వినియోగించబడ్డాయి. మరికొన్ని కొత్త నౌకల కోసం నౌకా కంపెనీలు వచ్చే రెండున్నర ఏళ్ళలో ఆర్డర్లు కలుపుకుని 2,00,000 టన్నులు రద్దు పోతుందనుకున్నా, భారతవాణిజ్య నౌకల మొత్తం టన్నేజి 14,00,000 టన్నులకు పెరిగి నిర్ణీత లక్ష్యాన్ని అందుకున్నది. ఇందుకు అదనపు ధన సహాయం అవసరం లేక పోయింది.

వాణిజ్య నౌకాదళవిస్తరణతో పాటు, ఆధునికం కూడా చేయబడింది. విదేశవాణిజ్యం కొనసాగిస్తున్న 90 భారతీయ నౌకలలోనూ 68 నౌకలూ, కోస్తావాణిజ్యము నిర్వహిస్తున్న 102 నౌకలలో 18 నౌకలూ, పదేళ్ళప్రాయంలోపువే.

కోస్తాలో చమురు రవాణాకు 3 విదేశచమురు శుద్ధికేంద్రాల అవసరాలు తీర్చడానికి ఒకటి కొత్తదీ, రెండు పాతవీ, మొత్తం మూడు చమురునౌకలు మనవాణిజ్యనౌకాదళానికి చేర్చబడ్డాయి. అంతకు ముందు విదేశచమురు నౌకలే చమురును చేరవేసేవి. ఈమూడు కోస్తా వెంటరవాణాఅయ్యే చమురులో 80 శాతం చమురునుచేరవేస్తున్నాయి.

విదేశవాణిజ్య విషయములో కూడా యిదేమాదిరి చర్యలు తీసుకున్నారు. కొత్తగా నెలకొల్పబడిన ఒక షిప్పింగు కంపెనీ 5 ఏళ్ళ క్రితము నార్వేలో నిర్మించబడిన చమురు నౌకనుకొన్నది. దానిని బర్మాషెల్-కంపెనీకి పంపారు. 54,000 టన్నులుగల సూపర్ చమురు నౌకకోసము జపానుకు ఆర్డర్లు పంపబడ్డాయి. 1964 లో అదిరాగానే మెస్సర్సు ఎస్సోలిమిటెడుకు పంపుతారు. భారత షిప్పింగు కార్పొరేషను మరో 33,000 టన్నుల చమురు నౌక కోసం జపానుకు ఆర్డర్లు పంపింది; దానిని కాల్టెక్సు కంపెనీకి పంపుతారు.

విదేశనౌకా వాణిజ్యం

నౌకా వాణిజ్య సమావేశాలన్నింటిలోనూ భారత దేశానికి సముచిత స్థానం లభించింది. భారత దేశంలోని మూడు పెద్ద షిప్పింగు కంపెనీలు ఇండియా-బ్రిటను, ఇండియా-ఐరోపా సమావేశాలలో సభ్యత్వం కలిగివున్నాయి. మన ఎగుమతులు దిగుమతులవ్యాపారానికి ఆ సమావేశాలు అతి ముఖ్యమైనవి. ప్రభుత్వ రంగంలోని షిప్పింగు సంస్థఇండియా,అమెరికా సమావేశంలోసభ్యత్వం కలిగివుంది. భారతదేశ వాణిజ్య నౌకలు యీ క్రింది సముద్రమార్గాలలో ప్రయాణం చేస్తున్నాయి. ఇండియా-బ్రిటను యూరప్; ఇండియా-పర్షియన్ సింధుశాఖ, ఇండియా-ఎర్ర సముద్రము, ఇండియా-ఆస్ట్రేలియా; ఇండియా-జపాన్-దూర ప్రాచ్యం; ఇండియా-సింగపూర్, ఇండియా-తూర్పుఆఫ్రికా ఇండియా-పశ్చిమ ఆఫ్రికా;ఇండియా-రష్యా; ఇండియా పోలెండు;ఇండియా-దక్షిణ అమెరికా ఇండియా-యునైటెడుస్టేట్సు

భారత వాణిజ్య నౌకలు అన్ని సముద్ర మార్గాలలో ప్రయాణం చేస్తున్నా, గత రెండు మూడేళ్లలో భారతదేశ వాణిజ్యం మొత్తంలో 12-15 శాతం మాత్రం నిర్వహిస్తున్నాయి. ఈ పెరుగుదలమొత్తం కూడ ఆదర్శ ప్రాయమైనమొత్తం అని చెప్పే 50 శాతం కంటే చాల తక్కువ. భారతవిదేశ వాణిజ్యములో ముఖ్యమైనసరుకులు;ఆహార ధాన్యాలు, రసాయనిక ఎరువులు, ఇనుముఖనిజం 30 వేల టన్నులు అంతకంటె పెద్దనౌకలుంటే సరుకుల రవాణా వ్యయంతగ్గుతుంది. ఇటీవలి వరకూ మనకు అట్టిభారీ వాణిజ్య నౌకలేదు. తొలివిదేశ చమురు నౌకకు 1961 లో ఆర్డరు చేసిన కంపెనీయే 82,000 వేలేసి టన్నుల 8 భారీ వాణిజ్య నౌకల కోసం జపానుకు ఆర్డర్లు పంపింది. వాటిలో ఒకటి ఈ సంవత్సరము జనవరిలోనూ రెండవది ఏప్రిల్ లోనూ మనకుబట్వాడాఅయాయి. మూడవది అతి త్వరలోనూ, మిగిలిన ఐదు 1964 మధ్య లోనూ బట్వాడా కాగలవు.

పుష్పాంజలి

ఓపవుగ్లినదీ తీరమున వర్ధిల్లుచున్న కలకత్తా! నీ ప్రాముఖ్యం ఈ యభూత చక్రాలతో నొప్పుయంత్రములు, కర్మాగారముల వలన కాదు.

ఓపాలు, జనుము కేంద్రమా! ఓ అభ్రకఖనీ! ఓవంగదేశ భూమి! నీవిశిష్టత పవిత్రగంగా, బ్రహ్మపుత్రా సారసారణ సేచనా కృతశాద్వల హరితము వలననే కాదు.

ఓకుసుమ సుగంధ సుగీతికా భరిత భరత దేశమా! సహస్రాబ్దముల చరిత్రయే నీ యశోవిభ్రమము మానవునివలన కలుగును. తెనుగు గొప్ప కవియైన శ్రీ గురజాడ అప్పారావుగారి వాక్కు నిక్కము.

కమాల్ కరీంనగరీ

"దేశమంటే మట్టి కాదోయి, దేశమంటే మనుష్యులోయి." మరియు మానవుడు తన అనశ్వర అభూత కృషితో తన దేశస్థాయిని కీర్తి శిఖరాగ్రంపై శాశ్వతముగా నుపస్థిత మొనర్చినాడు. మరియు నట్టివారిలో రవీంద్రనాథ టాగూరుగూడా ఒకడు. తన జన్మభూమియగు వంగ యువతీ శిరోజముల సరిదిద్ది, మాతృ దేశ బంధిష్ఠత యశోవిజయము లాలించి ప్రపంచ శ్రేయోభిలాషతో సమర గీతికలు వెదజల్లి మాతృభూమి కొరకు ప్రార్థించినాడు.

"భారతీయ జన హృదయాలను ఆలించి, పాలించే ఓభారత భాగ్య విధాతా! నీనామ క్రమణం వలన పంజాబు, సింధు, గుజరాతు, మరాఠా, ద్రావిడ, ఉత్కళ, బెంగాలు ప్రాంతాల ప్రజా హృదయాలు ఉప్రూత లూగుకవి. వింధ్య, హిమాలయ పర్వత శ్రేణులలో ఆనాదం మారు మ్రోగుతుంది. గంగా, యమునా తరంగ పంక్తులలో ఉయ్యాలలూగి సాగర ఘోషలో ప్రతి ధ్వనిస్తుంది. నీప్రతిభను కీర్తించి వారు నీఆశీస్సులను అర్థిస్తారు. జనాళికి శుభంకూర్చే ఓభారతభాగ్యవిధాతా! నీకుయజ మగుగాక- నీకు జయమగుగాక- నీకు జయమగుగాక!"

ఓవంగ రవీ! విశ్వకవీ! నీకిరణాలు ప్రాకృచ్ఛిమములలో వ్యత్యాసము జూపవు. నీకాంతి వలన అందరు లాభపడుతున్నారు. ఓమానవ స్వాతంత్ర్య ధ్వజధారీ! ఓస్వాతంత్ర్య భావయోచనా కార్యము మరియు పరస్పరైక్యతా ప్రేమ సందేశహారీ! ఓసర్వ జనప్రియ! ఓ అనన్యకవి సామాన్య! నీఅమర గీతికలు అత్యున్నత మానవతా శిఖరాగ్రంతో పరిష్వంగము గొనుచున్నవి. నీ గీతికలనుండి ప్రతి వాడు నిరాడంబరత, నవ్యత, అర్థ చాతురి, ఉన్నత భావ ప్రకటన,పద మనోహర సుందరత, సామ్యత, సుస్వరత మరియు హృదయహారిణి యగు కవితా విధానము యొక్క మాదిరి గ్రహించును. దీనికి తార్కాణం నీవే.

ఓఅమరగీతికా విధాతా! నీ ప్రతిగీతిక ఒక వ్యాకులతా స్పర్శ కణము, ఒక హృదయ స్పందనా మందస్మితకణము, ఓ గీతాంజలి రచయితా! నీప్రార్థనా గీతికను నేను నేడు బృహత్స్వరముతో పాడెదను.

"ఎక్కడ మనస్సు నిర్భయంగా వుంటుందో, ఎక్కడ మనుషులు తలలెత్తి తిరుగుతారో, ఎక్కడ జ్ఞానం విరివిగా వెలుస్తుందో సంసారపు గోడలమధ్య ఎక్కడ భాగాల క్రింద ప్రపంచం విడిపోలేదో, ఎక్కడ సత్యాంతరాళం లోంచి పలుకులు బైలు వెడలుతాయో, ఎక్కడ అలసట నెరుగని శ్రమ తన బాహువుల్ని పరిపూర్ణత వైపు చాస్తుందో, ఎక్కడ నిర్జీవమైన ఆచారపు లెడారిలో స్వచ్ఛమైన బుద్ధి ప్రవాహం ఇంకిపోకుండా వుంటుందో, ఎక్కడ మనసు నిరంతరం వికసించే భావాలలోకి, కార్యాలలోకి నీచే నడప బడుతుందో ఆస్వేచ్ఛాస్వర్గానికి తండ్రీ నాదేశాన్ని మేల్కొలుపు."

నీరచనలు తాత్కాలికములు కావు. శాశ్వతములు కావు ననే నేను నెటికిని పాడుదును.

ఓప్రాంతీయ భాషను సర్వ ప్రాంత భాషగా చేసినవాడా! నీ వంగ దేశస్థులేకాక తదితర ప్రాంతములు కూడా నీయనుగ్రహ పాత్రులు.

ఓమహాకవీ! ఓప్రఖ్యాత కథా రచయితా! ఓ నవలాకార విజయ! ఓగర్వ కారణమైన నాటక రచయితా! ఓనకల కళా సిద్ధహస్తుడా! ఓగురువర్య! ఓ మహోపన్యాసక! నీయీ ప్రత్యేకతలను పొగడ ననర్హుడను.

ఓదైవ సమాన మానవుడా! నేను నీచరణ సేవకొక పుష్పమాలిక దెచ్చితిని. అనుగ్రహింపుము. ఈ పుష్పమాలిక నాప్రాణమాలిక ఈ ప్రాణమాలిక నే నీకడ వ్యయపరుపగలనని ప్రతినగొనుచున్నాను.

దేవాలయాలకు ప్రసిద్ధి చెందిన ఖాట్మండు

ఖాట్మండులోయ అనాదిగా దేవతలలోయగా ప్రసిద్ధి చెందింది. ఆ లోయలో యాత్రికులు వెళ్లే మార్గములో సుమారు 2,500 దేవాలయాలు కనిపిస్తాయని అంచనా.

ఖాట్మండులో ఏవైపునకు వెళ్ళినా దేవాలయాలు, స్తూపాలు కనిపిస్తాయి బౌద్ధ, వైష్ణవ,శైవ, తాంత్రిక సంప్రదాయాల చిహ్నాలు, శతాబ్దాల తరబడి గావస్తున్న నేపాల్ మతైక సంస్కృతిలో నిబిడీకృతమైవున్న సంక్లిష్టతను ఆయిలేదానిలోవున్న ఐక్యతా లక్షణాన్ని వివరిస్తాయి.

ఖాట్మండులోని హిందూ దేవాలయాలు శిల్పకళా ఖండాలుగా పేర్కొనవచ్చును. దోషరహితమైన శిల్పకళా దక్షతానికీ కళా నైపుణ్యానికీ అవినిలయము పగోడాపద్ధతి శిల్పశాస్త్రం నేపాల్ నుంచి ఉద్భవించినదని చెప్పుతారు.

రెండువేల సంవత్సరాల పురాతన దేవాలయం

ఖాట్మండులో అతి పురాతనమైన దేవాలయాలలో ఒకటి "స్వాయంభువనాథ్" దేవాలయం. 2000 సంవత్సరాలకిందట ఇది నిర్మించబడిందని నమ్మకం. కొండపైనవున్న ఈ బౌద్ధ దేవాలయానికి చేరటానికి ఐదువందల గడప ఎక్కవలసివుంటుంది. ఈదేవాలయంలో సుమారు50అడుగులుఎత్తులో వున్న ఒక తెల్లని కట్టడంపై చతురస్రాకారంలో ఒక గోపురం వుంటుంది. ఆగోపురం ప్రక్కలు బంగారుమలామా చేయబడి వుంటుంది.

ఆ గోపురానికి పైగా శంకువు ఆకృతిలో ఒక కట్టడం వుంటుంది. బంగారం పూతపూయబడిన రింగులతో యిది అలంకరించబడి వుంటుంది. ఈ కట్టడం ప్రతి వైపు నేత్రద్వయం చిత్రించబడివుంటుంది. సర్వ సాక్షియైన ఆ భగవంతుని నేత్రాలువి. బంగారం పూతపూయబడిన బుద్ధ విగ్రహం ఈ దేవాలయంలో వుంది. నేపాల్‌లో కల్లా యిదే పెద్ద విగ్రహమని చెప్పవచ్చు.

పవిత్రబాగ్మతీ నదీతీరాన పశుపతినాథ్ దేవాలయంవుంది. ఇది శివాలయం. హిందూ యాత్రాస్థలాలలో ప్రఖ్యాతివహించిన వాటిలో యిదొకటి.

భారతీయులకు కాశీవిశ్వనాథ్ ఎంతముఖ్యమో నేపాలీయులకు పశుపతినాథ్ అంతముఖ్యం. రెండు అంతస్తులుగల పగోడాలో బంగారుతాపటు చేయబడిన ఆ పైకప్పులు, వెండి మలామాచేయబడిన ముఖద్వారాలతో అద్భుత శిల్పసౌందర్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.

ఈదేవాలయం ముందుగా ఈఆవరణలో బ్రహ్మాండమైన నంది విగ్రహం వుంది. దీనికి గూడా బంగారు పూత పూయబడి వుంటుంది. ఈ విగ్రహం ఆ బోతుకు ఐదురెట్లు ఎత్తు వుంటుంది. శివుడు బంగారుపుత్రికులం పట్టుకున్న విగ్రహం దగ్గరే వుంది.

ఈ పశుపతినాథ్ దేవాలయంలో ఫాల్గుణమాసంలో శివరాత్రినాడు పెద్ద ఉత్సవం జరుగుతుంది. భారత దేశం యితర విదేశాల నుంచి వేలాది మంది యాత్రికులు ఉత్సవాన్ని చూడటానికి వస్తారు.

బాగ్మతినది ఒడ్డునే మాత గుహేశ్వరీ దేవాలయం వుంది

సినీ-జగత్తు

(మా సినిమా ప్రతినిధి)

కథాబలం, తారాబలం, నిర్మాణబలం ఉన్న పునర్జన్మ

ఆదిమధ్యాంతాలు సమపాళ్ళలో సాగిన సృష్టినే చక్కని సృష్టి అంటారు. "ఓ సజీవ శిల్ప సుందరీ" అంటూ శ్రీశ్రీ గీతాన్ని ఘంటసాల పాడగా విజయలక్ష్మి నృత్యంతో చిత్రీకరించడం ద్వారా ఆరంభమయ్యే ప్రసాద్ ఆర్ట్సుపిక్చర్స్‌వారి "పునర్జన్మ" చిత్రం "నీకోసం నీకోసం నా గానం నా ప్రాణం నీకోసం" అని శ్రీ సి. నారాయణరెడ్డి వ్రాసి సుశీల మధురంగా పాడిన థీంసాంగ్ ద్వారా పరిపుష్టమై తట్టతుదకు "దీపాలు వెలిగె సరదాలు తొలిగె ప్రియురాలు పిలిచె రావోయీ" అని దాశరథి వ్రాసి సుశీల పాడగా కృష్ణకుమారి నృత్యరీతికరణతో పరాకాష్ఠనందుకొని ఒక చక్కని చిత్ర సృష్టి జరిగినట్లు అంగీకరింపజేస్తుంది.

పునర్జన్మ చిత్రం ప్రివ్యూ గత ఆదివారంనాడు శ్రీ సారథీ స్టుడియోస్‌లో ఇవ్వబడింది. గుల్షన్ నందా రచయిత కే హోంశ్ (రాశి పెదవులు) తను మూలకథకు దర్శకుడు ప్రత్యాత్మ తయారు చేసిన స్క్రీన్‌ప్లే ఇది. తన శిల్పకళ, తన చిత్రలేఖనమే లోకంగా సుందర విగ్రహం చూసినా మధురగానం విన్నా తన్మయుడయ్యే గోపి (నాగేశ్వరరావు) పెద్ద జమీందారు బిడ్డ ఈ కథకు నాయకుడు. రాట్యకళత్తెగా జీవిస్తూ సమాజంలో విలువలేని స్థాయిలో ఉంటున్నప్పటికీ చక్కని పని అయినా చేసి జీవిత పరమార్థాన్ని సాధించుకోవాలన్న ఆశయంగల సాని రాధ (కృష్ణకుమారి) అందులో కథానాయిక. రాధ తనని ప్రేమించినప్పటికీ జమీందారు (గుమ్మడి) మేనగోడలైనప్పటికీ గోపి తాను చేసిన శిల్పం దగ్ధమైపోగా మనోవికలతచెంది తానేమీ ఆడుకోలేక చివరకు సానిరాధ ఎంతో త్యాగంతో గోపిని తనవాడుగామార్చి వెళ్ళిపోయినందుకు సంతోషిస్తూ తాను రాధ త్యాగానికి ఫలితం అనుభవిస్తున్న అన్యాయానికి బాధపడుతూ చివరకు రాధకు న్యాయం కలగాలని తనను తాగ్యం చేసిన వాసంతి (వాసంతి) ఇందులో సైడ్ హీరోయిన్ ఈ వల్గురిమీదా నిలబడిన కళాచిత్రం పునర్జన్మ. ఆటా పాటా అందం ఈ చిత్రం అంశాలతో ఒక ప్రబోధాన్ని దర్శకుడు ప్రత్యగాత్మ ఈ చిత్రంలో చక్కగా అందజేశారు. శాంతినికేతన్ శిక్షణ పొందిన ఆర్టిస్టు శ్రీ జి. వి. సుబ్బారావు ఈ చిత్రానికి కూర్చిన సెట్టింగులు కూడా చిత్రానికి విలువ తెచ్చాయి, పద్మనాభం ఈ చిత్రంలో కాస్యపువిలన్‌గా నటించి కొత్తతరహా "కోడినవ్వుతో" ప్రేక్షకుల్ని అలరించి వాసంతిని పెండ్లి చేసుకోదలచి భగ్నపోతాడు. పరధ్యానపు సైంటిస్టుగా రమణారెడ్డి ఆతని సమాజవాది భార్యగా సూర్యకాంతం (వాసంతి కలిదండ్రులుగా) తగు మాత్రపు హాస్యం అందించారు. జమీందారు పెద్ద కొడుకుగా ప్రభాకరరెడ్డి త్రాగుబోతు పాత్రను నటించగలిగాడు గాని సంభాషణల డెలివరీ మాత్రం బాగుండలేదు. ఆతని భార్యగా సంధ్య సాధారణంగా నటించింది. వీరి సంతానముగా కుమార్, జమున (జూనియర్) అను కొత్త బాల తారల్ని పరిచయం చేశారు. చిన్నపాత్రలైనప్పటికీ జమీందారు కుటుంబపు పెద్దగా తల్లిగా హేమలత, వేశ్యామాతగా నిర్మల పాత్ర పోషణ సహజంగా ఉంది. గోపి పిచ్చి బాగైనప్పటికీ అంతకుపూర్వమే గోపి తనకు మంగళసూత్రం కట్టినప్పటికీ వాసంతి ప్రేమకు అడ్డురాకుండా మళ్ళీ గోపి మతిచలించకుండా జాగ్రత్త పడేందుకు తన శ్రమను తన ప్రేమను త్యాగంచేస్తూ జమీందారు ఇంటినుండి రాధ తిరిగి వేశ్యావాటికకు వెళ్ళిపోతున్న ఘట్టంలో కృష్ణకుమారి, గుమ్మడి నటన అనుపమానముగాఉంది. ప్రేమ, అభిమానం, త్యాగం మువ్వురి కొన్న పాత్రను నటించిన కృష్ణకుమారి ఈ చిత్రంలో అభిమాన త్యాగ భావాలనే ఎక్కువగా ఒప్పించగలిగింది. ఈ మధ్య అనేక తెలుగు చిత్రాల్లో ఏదో ఒక రీతిగా మతిచలించిన పాత్రలు ప్రేక్షకులకు ఎదురవుతున్నాయి. కథా బలంగలిగిన పునర్జన్మలో నాగేశ్వరరావు తన పిచ్చి పాత్రను పోషించడమే కొత్తదనం; ప్రేమ నటించడం ఆయనకు సర్వసాధారణమే. ఇంతవరకూ ఎవ్వరూ మన చిత్రాల్లో చూపని హైదరాబాద్ శిట్టు కొన్ని ఉన్నాయి, ఈ చిత్రములో-ఉదా॥ నౌబత్‌పహాడ్ నుండి నగర సుందర దృశ్యం, సాలార్‌జంగ్ మ్యూజియం కళాఖండాలు. కళాకారుడు గోపికి మతిచలించిన ఘట్టం నుండి తిరిగి మతి స్వస్థత చేకూరేందుకు జరిగిన కథలో అకస్మాత్ పరిణామాలు గాని అసహజ పరిణామాలు గాని "తూమ త్రంగా" పిచ్చి విడిపోవడం గాని లేకపోవడం అభినందనీయం

జాతీసేని చలపతిరావు కూర్చిన సంగీతం హాయిగాఉంది, "నీ కోసం", "దీపాలు వెలిగె" పాటలు ప్రజలనోళ్ళలో ఊగులాడగలవు.

ముదావహం, శుభావహం కూడ. జగపతి వారు తమ షూటింగ్‌ను రెండో కొత్త ఫ్లోర్‌లో ప్రారంభించారు, ఒకేసారి మూడు చిత్రాలు తీయడానికి అనువుగా మూడో ఫ్లోర్ కూడా సారథీ స్టుడియోస్‌లో తయారవుతున్నది. ఈ కొత్త ఫ్లోర్‌ను అన్నపూర్ణ వారు ప్రారంభిస్తే బాగానే ఉంటుంది.

అనౌచిత్యాలు లేకుండా, కళా విలువలతో తీర్చిదిద్దిన చిత్రంగా "పునర్జన్మ" నిన్నటి నుండి జంటనగరాల ప్రేక్షకులకు ఒక కొత్త తరహా తెలుగు చిత్రాన్ని అవగాహనకు తెస్తున్నది. చిత్రం క్లాస్ చిత్రమైనప్పటికీ సంగీతం, గుమ్మడి, కృష్ణకుమారి నాగేశ్వరరావుల కొత్త పాత్రలు హిట్ పిక్చర్ కావడానికి దోహదపడుతాయి.

బిజీ సారథీస్టుడియో

ఆగస్టు సగభాగంవరకూ పి. ఏ. పి. వారి పునర్జన్మ, జగపతివారి నూతన చిత్ర నిర్మాణాలు మాత్రమే ఉన్న శ్రీ సారథీస్టుడియోస్ సెప్టెంబరు నెలలో చాలాబిజీగా ఉండబోతున్నది.

సెప్టెంబరు ఒకటవ తేదీన పద్మశ్రీ పిక్చర్స్ వారి చిత్రం షూటింగ్‌కు ముహూర్తోత్సవం జరుగుతుంది. ప్రముఖ దర్శకుడు పి. పుల్లయ్య తన కుమార్తె పి. రాధ వ్రాసిన కథ ఆధారంగా ఇక్కడ చిత్రం తీయబోతున్నారు. ఇందులో నాగేశ్వరరావు, జమున, రమణారెడ్డి, శారద మున్నగువారు నటిస్తారు. మాస్టర్ వేణు సంగీతం కూరుస్తున్నారు. ఒక పాట అప్పుడే మద్రాసులోనే రికార్డయింది.

దీనితోపాటు జగపతి వారి చిత్రం షూటింగ్ సాగుతూనే ఉంటుంది. జగ్గయ్య, రమణారెడ్డి, నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, నాగయ్య మున్నగువారంతా నటిస్తున్నారు.

ఇకపోతే సెప్టెంబరు సగభాగం నుండి "మూగమనసులు" చిత్రం షూటింగ్ కూడా శ్రీ సారథీస్టుడియోస్‌లోనే సాగుతుంది. జాబూ మువీస్ వారు ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వాన నిర్మిస్తున్న ఈ చిత్రంలో నర్సాపురం, అమలాపురం, భద్రాచలం మున్నగుచోట్ల తీసిన గోదావరీ తీర దృశ్యాలు ఒక విశిష్టత, ప్రత్యేకత అని తెలుస్తున్నది. ఈ చిత్రంయావత్తూ ఔట్‌డోర్ దృశ్యాలతోనే నడుస్తున్నదనీ ఇది తెలుగుచిత్ర పరిశ్రమలోనే కొత్త ప్రయోగమనీ అంటున్నారు. కె. వి. మహాదేవన్ సంగీతం కూరుస్తున్న ఈ చిత్రంలో "గౌరమ్మ నీ మొగుడు" అనే పాట జమునతో వాహినీ స్టుడియోస్‌లో ఇటీవల చిత్రీకరించారు. ఇందులో బోటుసరంగుగా నాగేశ్వరరావు, అతని ప్రియురాలిగా జమున, విలన్‌గా నాగభూషణం, ప్రధాన సంఘర్షణలకూడలి పాత్రగా సావిత్రి నటిస్తున్నారు. ఇప్పటికి 12 రీళ్లు పూర్తయ్యాయి, అందులో 11 రీళ్లు ఔట్‌డోర్‌లో తీసినవే!

అనంతరం-సెప్టెంబరు ఆఖరువారంలోనే అన్నపూర్ణా వారు తమ నూతన చిత్రం "డా. చక్రవర్తి" (కోడూరి కౌసల్యాదేవి నవల చక్రభ్రమణం అనుసరణ)కి అంకురార్పణ చేస్తారని తెలుస్తున్నది. మళ్ళీ ఈ చిత్రంమార్చి-ఏప్రిల్ నాటికి పూర్తికావాలి, ఆ తర్వాత అమెరికా పర్యటనకు నాగేశ్వరరావు వెళ్లాలి.

క్రమంగా శ్రీ సారథీస్టుడియోస్ బిజీ స్టుడియోసుగా మారుతుండడం

మహిళా ప్రపంచం

హిమగిరి శిఖరగోష్ఠి

అంధకారం. కన్ను కానరాని కటిక చీకటి. ఆకాశం నిండా దట్టమైన మబ్బులు. ఉండి ఉండి మెరిసే మెరుపుల్లో హిమపాతం జలతారు తీగల్లా మెరుస్తోంది. కాలు నేలమీద మోపలేనంత తెరలు తెరలవంటి మంచుపొరలు ఉద్ధృతమైన మంచు తుపాను గాలి పోరు. దూరంగా ఎక్కడ నుండో వికృతధ్వనులు-వింత అరపులుఇటు వంటిభయానక నిశీథిని. హిమగిరుల్లో ఎవరివో బరువైన పదధ్వనులు. రక్తంగడ్డకట్టుకు పోతున్నా లెక్కచేయకుండా శత్రువులను తుదముట్టించే ప్రతీకార వాంఛతో మౌనందాల్చి వీరోచితంగా ముందుకు కదలి పోతున్నారు. ఎవరు? వీరంతా ఎవరు?

దీనికి ప్రతికొండ, ప్రతి లోయ ప్రతిధ్వనిస్తోంది.

"వీరు అమరులు. భారతదేశ రక్షకులు. దేవతలు"

ఈసమాధానానికి ప్రతి మంచు తునక ఆశ్చర్య పోయింది.

"ఓహ్ అనినాడు శివపార్వతుల తాండవ నృత్యంతో వీగిపోయిన ఈ హిమాలయాలమీద ప్రమథగణం, దేవతా మూర్తులు కొలువు తీర్చి యుగాలైపోతే ఈనాడు ఈ దేవతలు ఎవరబ్బా-అంటూ ఉవ్వెత్తున లేస్తున్నాయి మంచు తునకలు.

"రతన్ ప్రసాద్"

వీటికి వంత పాడింది-ఉమగిరి "నందాదేవి" అవును-నిజంకనాడు మలయానిలం మంచిగంధపు సువాసనలతో మత్తిల్లిన వరూధిని కాలిగజ్జెల చప్పుడు ఇంకా నా గుండెల్లో మార్మ్రోగుతూనేఉంది" అన్నది కాంచన గంగా శిఖరం దీనికి నందాదేవి వెటకారంగా, దేవదానవుల యుద్ధం, దానవుల ఓటమి, దేవతల గెలుపు నాకు తెలుసు. అట్టి దివ్యులైన దేవతలెక్కడ, మర్త్యులైన ఈసిపాయి లెక్కడ. వారికీ వీరికీ సాపత్యమా

కాంచనగంగా శిఖరం సగర్వంగా ఇలా అంది-"అదికాదు నందాదేవీ-పూర్వం మంత్రశక్తులతో శత్రువులను జయించేవారా! ఈనాడు వీరు సమస్త శక్తులను యంత్రశక్తితో మేళవించి వీర విహారం చేయగలుగుతున్నారు, మంచుబోరియల్లో మాటువేసిన భారత సైనికుని గుండె నిబ్బరం ఏకాగ్రతకు. దేశభక్తికి, మనందరం జోహారులర్పించ వలసిందే. కులమతాలు, జాతి విభేదాలు మరచి శత్రువు నెదుర్కోవడానికి ఒక్క త్రాటిమీద నిలబడ్డారు. నెమ్ము విరుచుకుని. అదే విచిత్రం, భరతమాత గర్భంలో పుట్టిన ప్రతి భారతీయునికీ అనంత శక్తులున్నాయి వీరంతా అమరులే

ఆమధ్య ఒకనాడు ఏం జరిగిందో తెలుసా నందాదేవీ,

క్షణంలో దారుణమైన శత్రుదాడి, రాక్షసుల దురాక్రమణ. ఆకాశాన్నంటే వెలుగు లేచి క్షణములో చిమ్మ చీకటైపోయి ఆర్తనాదాలతో దిక్కులన్నీ పిక్కటిల్లాయి. అంతలో ఎక్కడినుండో దివ్యలోకాలనుండి మృదు మధురమైన వాద్యధ్వనులు అలలు అలలుగా వినిపించి, ఆవెనుక నే ధవళ కాంతులతో మెరిసిపోతూ దివినుండి మెల్లగా మెలమెల్లగా దిగివస్తోంది ఒక దేవతామూర్తి, తనజీవితాన్ని దేశరక్షకుల నిమిత్తం ధారపోసిన త్యాగమూర్తి అమరజీవి సైటింగేల్. ఫ్లారెన్స్ నైటింగేల్ ఈవిచిత్రం వీక్షించావా నందాదేవీ-మెల మెల్లగా దిగివస్తున్న నైటింగేల్ కొన్ని వందల, వేల రూపాలుగా మారి దివ్యజ్యోతుల్లా గాలిలో తేలిపోతూ భారతావనిలోని ప్రతి నర్సు హృదయంలోను ఐక్యమైపోయింది వీరంతా యుద్ధరంగంలోకి దూకి క్షతగాత్రులైన వీరులను రక్షించి, రాత్రింబవళ్ళు సేవచేస్తున్నారు. మానస సరోవరంలో ఈదులాడే శ్వేత హంసల్లా తెల్లని దుస్తుల్లో, సపర్యలు చేస్తూంటే భక్తిభావంతో చేతులెత్తి నమస్కరిస్తోంది యావత్ ప్రపంచం!!....

ఆనందంతో తన్మయత్వం చెందింది నందాదేవి. "నిజమే కాంచనా ప్రతి భారత జవానూ నేడు అమరుడే, ప్రతి నర్సూ దేవతా స్త్రీయే, మహిమోపేతులైనఅమరులు హిమాలయ శృంగాలలో నేటికీ నివసిస్తూనే ఉన్నారు. వారు అహోరాత్రాలు భారతావనిని ఒక కంట కనిపెడుతూనే ఉన్నారు దుష్టరాక్షసుల బారి పడకుండా" భారతప్రజకు మన హిమగిరుల శుభాకాంక్షలు సర్వదా ఉంటాయి. ఇంతలో తూర్పురేఖలు తొంగిచూశాయి. హిమగిరి శిఖరాలు మంచు [illegible] సవరించుకున్నాయి.

మన హోంగార్డు దళాలు

గత అక్టోబరులో కమ్యూనిస్టు చైనా మనదేశ ఉత్తర సరిహద్దులను ఉల్లంఘించింది. ద్రోహబుద్ధితో ఇదే మన భూభాగంపై వచ్చి దురాక్రమణ జరిపింది. మన స్వాతంత్ర్య పొందికా, సామ్రాజ్య విస్తరణనూ తమ సిద్ధాంతాల వ్యాప్తినీ కాంక్షించే ప్రబలమైన సైనికశక్తిగల శత్రువుతో ప్రథమంగా అకటిత యుద్ధానికి దిగవలసివచ్చింది. ఉత్తరాన మన పొరుగున వున్న దేశం నుంచి మనకు వాటిల్లిన ఈ ప్రమాద పరిస్థితి దృష్ట్యా మన పౌరులు నిర్వర్తించవలసిన బాధ్యతలేమిటి? వారి కర్తవ్యమేమిటి? భారత సైన్యం చాలా పెద్దది ఆ విషయం అదే చూసుకుంటు దనుకొని కానీ లేక మన మిత్ర రాజ్యాలవారు సహాయం చేస్తున్నారనుకొని కానీ మనం సంతృప్తి జెందడవలసిందేనా? ఈ ప్రశ్నకు సమాధానం స్పష్టంగా తెలిసిందే. ఏ ఆధునిక యుద్ధంలో కూడా పౌరుల పూర్తితోడ్పాటు లభించనిదే పోరాటం సాగించడానికి వీలుండదు. కాబట్టి మనం ఈ పరిస్థితులను కేవలం గమనిస్తూనే వుండిపోలేము. యుద్ధం చేసే విధానాలలో మొదటి ప్రపంచయుద్ధం నాటికి వున్న పరిస్థితులకూ రెండవ ప్రపంచ యుద్ధంనాటికీ వున్న పరిస్థితులకూ మధ్య చాలా మార్పు వచ్చిందనే సంగతి అందరికి తెలిసిన దే మొదటి ప్రపంచయుద్ధకాలంలో విమానాల పరిమితమైన ప్రయోగాలవల్ల పౌరజనాభాకు భారీ నష్టం సంభవించేదికాదు. కాని రెండవ ప్రపంచ యుద్ధంనాటికి వైమానికదళరంగంలో ఎంతో అభివృద్ధి జరిగింది. విమానాల ద్వారా శత్రువుల పట్టణాలపై బాంబులు వేయడంవంటి విధ్వంసక కార్యాలు జరపడానికి సాధ్యమైంది. శక్తివంతమైన అస్త్రాలు వినియోగంలోకి వచ్చాయి. తరువాత అత్యంత శక్తివంతమైన అణుబాంబు కనిపెట్టబడింది. విచక్షణా రహితంగా పౌరులనూ, ఆస్తిపాస్తులనూ నాశనంచేసి పౌరజీవనానికి విఘాతం కలిగించి, ప్రజలలో ప్రతిఘటన శక్తిని నశింపజేసే ఉద్దేశంతోనే ఇవన్నీ సృష్టించబడినవి.

ఆధునిక కాలంలో యుద్ధంచేసే ఏ దేశమైనా ఒక బృందంగా వ్యవహరిస్తుంది. కాగా దేశంలోని ప్రతి సాధారణ వ్యక్తికూడా ఈ బృందంసభ్యుడే. ప్రతి పౌరుడూ యుద్ధకృషిలో పాల్గొన్నప్పుడే నిశ్చయంగా విజయం సిద్ధిస్తుంది.

అందుచేత ప్రజలలో ఈ విధమైన చైతన్యాన్ని కలిగించడం అవసరం. అత్యవసర సర్వీసులోవున్న హోంగార్డు, జాతీయ సేవా కార్యక్రమాలనిమిత్తం ప్రభుత్వం నెలకొల్పే స్వచ్ఛంద సంస్థలలో చేరడం ప్రతిపౌరుని కర్తవ్యం.

ఇటువంటి స్వచ్ఛంద సంస్థలలో "హోంగార్డు" దళం ఒకటి. "హోంగార్డు" దళం అంటే ఏమిటి? సాధారణ ప్రజలకు దీనివల్ల ఏంప్రయోజనం కలుగుతుంది అనే విషయాలను మనం తెలుసుకోవడం అవసరం. శాంతిభద్రతల పరిరక్షణలోనూ, అగ్ని ప్రమాదాలవంటి సందర్భాలలోనూ, వైద్య సేవలోనూ సహాయపడటానికిగాను శిక్షణ పొందిన పౌరసిబ్బంది దళాల అవసరం శాంతికాలంలో కూడా వుంటుంది. ప్రకృతి దుర్ఘటనలవల్లా తదితర కారణాలవల్లా ఉత్పన్నమయ్యే సమస్యలను ఎదుర్కోడానికై తగు శిక్షణను ఈ దళ సభ్యులకు ఇస్తారు. హోంగార్డు ఉద్యమానికి 1946 వ సంవత్సరంలోనే బొంబాయిలో బీజావాపన జరిగింది. బొంబాయిలో మతకలహాలు చెలరేగిన సందర్భంలో ఈ దళంవారు అనుపమానమైన సేవ చేశారు. తరువాత క్రమంగా బీహారు, పంజాబు, ఉత్తరప్రదేశ్, బెంగాలు మొదలైన అనేక ఇతర రాష్ట్రాలలో ఈ దళాలు ఏర్పడ్డాయి. ఉత్తరప్రదేశ్‌లో దీనిని "ప్రాంతీయ రక్షక దళం" అనీ, బెంగాలులో "జాతీయ స్వచ్ఛంద దళం" అనీ పిలుస్తారు.

పౌర రక్షణలో ఒక భాగం

హోంగార్డు దళాలు మన ద్వితీయ రక్షణ శ్రేణివంటివి కాబట్టి, దేశ పౌర రక్షణ పథకంలో ఒక భాగం కాబట్టి ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా భారతప్రభుత్వ వివిధ రాష్ట్రాలలో హోంగార్డు దళాలను అభివృద్ధి పరచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాబోయే పరిస్థితిని సమీక్షించి ఇటువంటి క్రమశిక్షణగల, సుసంఘటితమైన స్వచ్ఛంద సంస్థలను పెంపొందించి నిర్వహించినట్లయితే అవి క్లిష్ట సమయాలలో ప్రజలు ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొనేట్లు చేయడంలో ప్రముఖ పాత్ర వహించగలవనే అభిప్రాయానికి వచ్చింది. హోంగార్డు దళం నిర్వర్తించే ముఖ్యవిధులు ఇవి:

1. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడానికి రాష్ట్ర పోలీసు దళాలకు అనుబంధంగా వ్యవహరించడం.
2. విమాన దాడులు, అగ్ని, వరద అంటువ్యాధుల వ్యాప్తివంటి అత్యవసర సమయాలలో ప్రజలకు అన్ని విధాల సహాయపడడం.
3. దేశరక్షణ కృషికి ప్రత్యక్షంగా గానీ పరోక్షంగాగానీ ఉపయోగపడే ప్రత్యేక అత్యవసర కృషిలో పాల్గొనడం.
4. మోటారువాహనాలు ఇంజనీరింగ్ దళాలు, అగ్నినిర్వాపకదళాలు, నర్సింగ్ ప్రథమ చికిత్స, నీరు, విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్వహణవంటి అత్యవసర సర్వీసులను ప్రత్యేక సందర్భాలలో నిర్వహించడం.

ఆంధ్రప్రదేశ్ హోంగార్డు చట్టం (1946 వ సం. చట్టం 1) ద్వారా రాష్ట్రంలో హోంగార్డు సంస్థను క్రమబద్ధంచేయడం జరిగింది. యీచట్టాన్ని రాష్ట్రం మొత్తానికి వర్తింపజేశారు. హైద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో 4 కంపెనీలు, వరంగల్లు, గుంటూరు, కాకినాడ విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు పట్టణాలలో 2 క్వాయిల చొప్పున మొత్తం 16 కంపెనీలను ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది.

మనరాష్ట్రంలో ఇతర ముఖ్య పట్టణాలకుకూడా హోంగార్డు వ్యవస్థను విస్తరింపజేయడానికి వీలుగా హోంగార్డు కంపెనీలసంఖ్యను 50కి పెంచడానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

సంపూర్ణ అజమాయిషీ

రాష్ట్రంలోని మొత్తంహోంగార్డు సంస్థ, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ అధీనంలోనూ నిర్వహణలోనూ పని చేస్తుంది. జంటనగరాలలో పోలీసు కమీషనరు, జిల్లాలలో ఆయా పోలీసు సూపరింటెండెంట్లు యీ సంస్థల జనరల్ ఇన్చార్జిగా ఉంటారు.

ప్రతి హోంగార్డు కంపెనీలో 110 మంది హోంగార్డుఉంటారు. ప్రతికంపెనీని 3 ప్లాటూనులుగా విభజిస్తారు. ప్రతి ప్లాటూన్‌లో 3 సెక్షన్లు, ప్రతిసెక్షన్‌లో 9 మంది గార్డుఉంటారు. కంపెనీకమాండర్, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు హోదాలో ఉంటారు. ప్లాటూన్ కమాండర్, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ హోదాలోనూ సెక్షన్‌కమాండర్ పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ హోదాలోను ఉంటారు.

హోంగార్డులకు పూర్తి శిక్షణ ఇచ్చిన తర్వాత వారిలో తగిన వారిని వైద్యోగాలకు ఎన్నిక చేయడం జరుగుతుంది.

శిక్షణ కార్యక్రమం

శరీర దార్ఢ్య అర్హతగల 20-45 సంవత్సరాల మధ్యవయస్కులైన విద్యావంతులందరూ ఈ హోంగార్డు సంస్థలో చేరవచ్చు. యీ అర్హతగల అభ్యర్థుల ఎన్నికచేయడానికై పట్టణ, జిల్లా స్థాయీలలో సెలక్షన్ కమిటీలు ఉన్నాయి. జంటనగరాల మేయరు, శాసనసభ్యులు జిల్లాపరిషత్తుఅధ్యక్షులు వంటి ప్రముఖ వ్యక్తులను సెలక్షన్ కమిటీలలో సభ్యులుగా నియమించడం జరిగింది.

మొదటి నెలలో ప్రతి వారంలో 5రోజులు, ఆతర్వాత 6 నెలల వరకు ప్రతివారం రెండుసార్లు యీ హోంగార్డులకు పార్టుటైం శిక్షణ ఇవ్వబడుతుంది. పోలీసు డ్రిల్లు, తుపాకీ కాల్పులు, అగ్నిమాపకం, గార్డువిధులు మ్యాపుల పరిశీలన, ప్రథమ చికిత్స, ఫీల్డుకాల్పు మొదలైనవాటిలో వీరికి శిక్షణ ఇవ్వబడుతుంది. వీటికితోడు రవాణా, పోలీసు కమ్యూనికేషన్స్, ప్రథమచికిత్స, అంబులెన్సు నిర్వహణ విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్వహణ, తంతి తపాల, మొదలైన వాటిలో వీరికి ప్రత్యేకశిక్షణఇవ్వబడుతుంది. మహిళా హోంగార్డులకు హోంనర్సింగ్‌లో నిర్బంధంగా శిక్షణ ఇవ్వబడుతుంది. మహిళా హోంగార్డులకు టెలిఫోన్ ఆపరేటర్స్, సంక్షేమ కేంద్రాల నిర్వహణలో ప్రత్యేక శిక్షణఇవ్వబడుతుంది.

పోలీసు అధికారులకు మాదిరిగానే హోంగార్డులకు కూడా అవే అధికారాలు ప్రత్యేకతలు, రక్షణఉంటాయి. అర్హతగల అధికారుల ఆంగీకారంతో మినహా వారి విధి నిర్వహణలో చేసే కృత్యాలకు వారిపై ఎట్టి చర్యలు తీసుకోబడవు.

సివిల్ ఉద్యోగులకు రాయితీలు

హోంగార్డు, స్వచ్ఛంద సంస్థసభ్యులైనకారణంగా శిక్షణకాలంలో వారికి ఎట్టివేతనాలు ఇవ్వబడవు. అయితే శిక్షణకాలంలో వారికి ఉపాహారానికై స్వల్ప మొత్తాలను ఇవ్వడం జరుగుతుంది. వారికి యూనిఫార్మ్‌లు ఉచితంగా ఇవ్వబడ్తాయి. శిక్షణ పూర్తి అయినతర్వాత వారిని పిల్చినప్పుడు కంపెనీకమాండర్, ప్లాటూన్ కమాండరుకు రు. 5-సెక్షన్, అసిస్టెంటు సెక్షన్ కమాండరుకు రు. 3లు, హోంగార్డుకు రు.2 దిన భత్యంగా ఇవ్వబడుతుంది. ప్రభుత్వోద్యోగులు యీ సంస్థలో చేరినపక్షంలో వార్షిక క్యాంపులలోనూ, అత్యవసర పరిస్థితిలోనూ వారు డ్యూటీలో ఉండే సమయంలో వారు ప్రస్తుతం పనిచేసే కార్యాలయంలో డ్యూటీలో ఉన్నట్టుగానే వ్యవహరింపబడుతారు.

పైవిధంగా హోంగార్డు వ్యవస్థను అభివృద్ధిపర్చినచో అవి రక్షణ దళాలలో ద్వితీయ శ్రేణిగానూ, పౌర రక్షణ కృషిలోప్రజా సహకారాన్ని సేకరించడంలోనూ తమ కర్తవ్యాన్నినిర్వహిస్తాయనడంలో సందేహంలేదు. హోంగార్డు వ్యవస్థను పటిష్ఠంచేయడంలో మన రాష్ట్రప్రజలు తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందజేసి తద్వారా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకొని దేశ కృషికై ఇతోధిక సంఖ్యలో హోంగార్డు దళాలలో సభ్యులుగా చేరాలి.

వైజ్ఞానికాభివృద్ధి:

చంద్రమండల యాత్రికుల ఆహారం-అలగే

ఈ మధ్యనే అమెరికన్ అధ్యక్షుడు కెన్నెడీ అమెరికా పది సంవత్సరాలలోగా మానవుని చంద్ర మండలానికి పంపగలదని ఆశిస్తున్నామన్నారు. ఈ చంద్రమండల యాత్రికుడు తన యాత్రలోనూ, చంద్రమండలంలోనూ ఏ విధమైన ఆహారం తీసుకుంటాడన్న విషయం చాలా మందిని బాధిస్తున్న సమస్య.

ఈ విషయం గురించి పశ్చిమ జర్మనీలో బేడ్‌గోడ్స్‌బర్గు విమానయాన ఔషధ పరిషత్తువారు చాలకాలముగా పరిశోధనలు జరుపుతున్నారు.

వీరు తయారుచేయబోయే ఆహార పదార్థానికి "అలగే" అని పేరు పెట్టారు. భావి చంద్రమండల యాత్రికుడు దీనినే అన్ని వేళల తీసుకోవల్సి ఉంటుంది. చంద్రమండలం చూసిరావడానికి ఎంతకాలం పడుతుందో చెప్పలేము. అందుకనే ప్రయాణంచేసే అంతరిక్షయానంలో యాత్రికుడికి కావల్సిన నీరు, ప్రాణవాయువు తిండిపదార్థాలు చేసుకోవాలి. టన్నులకొద్దీ వీటిని తీసుకువెళ్ళడం కష్టం. అందుకనే తీసుకువెళ్ళిన వాటిని అనేకసార్లు వాడవల్సివస్తుంది.

ఉపయోగించిన తర్వాత కలుషితమైన ప్రాణవాయువునీ, ఇతరపోషణా సామగ్రినీ తిరిగి శుభ్రపర్చుకోడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. "అలగే" అన్న యీ పదార్థంతో కలుషితమైన ప్రాణవాయువును, నీటిని కూడా శుభ్రపర్చుకోడానికి వీలవుతుంది. అంతరిక్షయానంలో నూరు వీటర్ల "అలగే" కూడా తీసుకువెడితే సాధారణంగా మనిషి జీవించడానికి కావల్సిన మందినీటిని, ప్రాణవాయువు మాత్రమే కాకుండా, సుమారు ఐదు వందలు మొదలు ఆరువందల గ్రాముల పొడి ఆహార పదార్థాన్ని కూడా తయారు చేయవచ్చు

ప్రస్తుతం ఊహాగానముగాఉన్న ఈ పథకాన్ని కార్యరూపంలోనికి తీసుకురావడానికి అనేక యితర సమస్యల పరిష్కరించవల్సి వస్తోంది. వీటిలో ముఖ్యమైన సమస్య యీ పదార్థాల ఉత్పత్తికి కావల్సిన విద్యుచ్ఛక్తి ఎలాగ లభిస్తుందన్నది. బేడ్‌గోడ్స్‌బర్గు పరిశోధనాలయములో ఈఉత్పత్తికి "నియోన్ లైట్ల"ని ఉపయోగించారు కాని అంతరిక్షయానంలో ఈ రకం శక్తి లభించదుగనుక, శాస్త్రజ్ఞులు దీనికోసం చిన్నరకం అణువిచ్ఛేద యంత్రంతో పరిశోధనలు సాగిస్తున్నారు. సూర్యరశ్మివల్ల పని జరగదన్న సంగతి కనిపెట్టారు. అంతరిక్ష యాత్రికుని శరీరం నుంచివెలువడిన కల్మష పదార్థాలు శుభ్రపర్చి "అలగే"అనిపిలువబడే యీ నాచు మొక్కకి ఎరువుగా ఉపయోగించవచ్చునని అనుకుంటున్నారు. కాని దీనివల్ల వెలువడే విషవాయువులవల్ల "అలగే" జీవించి, మానవునికి కావల్సిన ఆహారానికి ఉపయోగిస్తుందా? అన్న విషయం ఇంకా తేలలేదు.

ఇది కాకుండా ఒక్క "అలగే" తింటూ చంద్రమండల యాత్రికుడు ఎంతకాలం ఉండగలడన్నది కూడా సమస్యే. అలగే గురించి ఇంకా ఎన్నో విషయాలు తెల్సుకోవల్సిఉంది. దీనితో పాటు "అలగే" సరిగా ఎదుగుతున్నదీ లేనిదీ కనిపెట్టడానికి ఒక తీవ్రశాస్త్రవేత్తని కూడా ప్రయాణంలో తీసుకువెళ్ళాలని వీరిఅభిప్రాయం. (గ్లోబల్

మీ పొట్టకు చల్లదనమును
చేకూర్చుటకు
పైత్యము
గుండెల్లో మంట
విరోచన బద్ధకము
మాన్పుటకు
బి.ఐ.
మిల్క్ ఆఫ్
మెగ్నీసియా
సత్వర పైత్యనాశిని, నెమ్మదైన విరోచనకారి
పెద్దలకు పిల్లలకు
గూడా మంచిది
బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ
లిమిటెడ్
B.I. MILK OF MAGNESIA

ప్రపంచ "రవాణా సౌకర్యాల" ప్రదర్శన

మ్యూనిచ్‌లో 1965లో జరుపుటకు సన్నాహాలు

మ్యూనిచ్ (జాడ్),ఆగస్టు 29

ప్రథమ ప్రపంచ "రవాణా సౌకర్యాల"ప్రదర్శన 1965మ్యూనిచ్ నగరంలో జరుగుతుంది. ఈ ప్రదర్శన నిర్వాహకులు అందుకుకావలసిన విపుల కార్యక్రమాన్ని తయారు చేశారు. ప్రదర్శనకు త్వరితగతిని సన్నాహాలు జరుగుతున్నాయి. యాభయి లక్షల చదరపుటడుగులు వైశాల్యంగల ప్రదేశాన్ని ఈప్రదర్శన ఆక్రమిస్తుంది. విజ్ఞానాత్మకమైన ఈ ప్రదర్శనలో నేడు దేశదేశాల్లోని రవాణా సౌకర్యాలు నేల, నింగి, నీరు, వాటిని అభివృద్ధి పరచటానికై జరుగుతున్న పరిశోధనలు భవిష్యత్తులో వెలుగులోకి రాగల విప్లవాత్మకమైన పథకాలు ప్రతి ఒక్కరికీ సులభముగా అర్థమయ్యేట్లు తరగతుల వారీగా విభజింపబడి ప్రదర్శించబడుతాయి. అన్ని దేశాలతోబాటు అమెరికా, రష్యాలు గూడా ఈ ప్రదర్శనలో పాల్గొని, అంతరిక్షయానం లోతామసాధించిన ఘన విజయాలను, సాధించబోయే పథకాలను ప్రేక్షకులు వీక్షించే అవకాశం కల్గించుతాయని భావించబడుతున్నది.

పండెండు వివిధ తరగతులుగా విభజింపబడుతున్న ఈ ప్రదర్శనలో కార్యక్రమాన్ననుసరించి "రైలు" రవాణా ప్రదర్శన ఎక్కువ స్థలాన్ని ఆక్రమిస్తుంది: రైలు రవాణా అనగా రెండుపట్టాలమీద నడచే పొగబండ్లు, ఎలక్ట్రిక్ బండ్లు,ట్రాములు,డీసిలికార్లు, భూగర్భంలోనూ, పర్వత ప్రాంతాల్లోని ప్రత్యేకమైన రైలుబండ్లు, ఒకే పట్టామీద నడిచే కేబిల్ కార్లు, ఒక కొండనుండి మరో కొండకు (మధ్యనున్నలోయలనుదాటటానికిమోకులు, తీగెలసహాయంతో చేర్చే ఫనిక్యులర్ గొండోలాలు వగైరాలు....) ఒకేసారి వందమంది ప్రయాణీకులను తీసుకువెళ్లగల రెండు తస్తుల ఫనిక్యులర్ గొండోలాను ఇటీవల జపాన్ ప్రవేశపెట్టింది. ఈ విశేషాంశాన్ని ప్రదర్శనకు పంపుతానని జపాన్ వాగ్దానం చేసింది. ఐరోపా ఖండానికి చెందిన పదిదేశాలు, సమష్టిగా, తమ ప్రయివేటు రైల్వే సర్వీస్‌ల ప్రత్యేకతను ప్రదర్శించుతాయి.

ఇదే ప్రదర్శనలో, వివిధ దేశాలకు ఆటోమెటిక్ టెలికమ్యూనికేషన్స్ సౌకర్యాలు కలిగిస్తున్న యంత్రాలను జర్మన్ పోస్టల్ అధికారులు ప్రదర్శించుతారు. ప్రేక్షకుల కళ్ళెదుట, తనంతట తాను తపాలాబిళ్ళలను ముద్రించే యంత్రంతో ప్రదర్శనకు ప్రత్యేకఆకర్షణ

రోడ్డు రవాణా, రోడ్డు నిర్మాణాలు,నీటిపై రవాణా(సముద్రాలు, నదులు,కాలవలు,) రేవులఅభివృద్ధి పథకాలనుగురించినవివిధభాగాలుంటాయి.

విమానయాన అంతరిక్ష యాన, విభాగం ప్రేక్షకుల్లో కుతూహలాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుందని, ఈ సందర్భంలోనే జరిగే ప్రత్యేక "మానవుడు- అంతరిక్షము" అంతర్జాతీయ ప్రదర్శన ప్రేక్షకులను ఆకర్షించుతుందని భావించబడుతున్నది. నేటివరకూ జరిగిన అంతరిక్ష పరిశోధనల్లో మానవుడు సాధించిన ఘనవిజయాలను, భవిష్యత్పథకాలను ప్రదర్శించటం జరుగుతుంది. ప్రపంచయాత్ర అనే విభాగంలో విమానయాన చరిత్రలో నూత్న అధ్యాయాన్నే ప్రారంభించిన అమెరికన్ డి.సి.3, జర్మన్ జంకర్ విమానాల నమూనాలు ప్రదర్శితమౌతాయి.

ఈప్రదర్శనకు చిహ్నముగా, మధ్యన వందమీటర్ల ఎత్తుగల ధ్వజము, రాకాసి ఆకారము, అన్నట్లుండి సిఐదు శసిరాట్ ప్రక్కనే నిర్మించబడుతుంది. దీని శిఖరాగ్రాన నిలబడి చుట్టూ కలియజూస్తే ప్రదర్శన,ప్రదేశమంతాకనుపిస్తుంది. అంతేగాదు మ్యూనిచ్‌నగరము, దూరముగా మనోహరమైన అల్ప్స్ పర్వతపంక్తుల దృశ్యం నేత్రానందం గావిస్తాయి .నవనాగరకతాప్రపంచములోమానవుడిపురోగమనానికి అతిముఖ్యములైన రవాణా వార్తా సౌకర్యాలను వివరించే ఈప్రదర్శన, ఆయా రంగాల్లోని వారికి అపూర్వమైన ప్రపంచ సంఘటనే అవుతుంది. (యు.పి.యస్,వు)

విజయవాడ వద్ద పశుగ్రాస మిశ్రణ యంత్రం

ఋద్బాధా విముక్తి ఉద్యమ రాష్ట్రకమిటీ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

విజయవాడవద్ద పశుగ్రాస సమ్మిశ్రణయంత్రాన్ని 20లక్షల ఖర్చుతో ఏర్పాటుచేయడానికి ఋద్బాధా విముక్తి ఉద్యమానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సూచించింది. ఈ యంత్రము వల్ల ఏటా 60వేల టన్నుల వరకూ పుష్టికర పశుగ్రాసం తయారవుతుందనీ అందువల్ల రోజుకు పాల దిగుబడి 6 లక్షల లిటర్ల నుండి 8.75 లక్షల లిటర్లకు పెరుగుతుందనీ అంచనావేశారు.

ఆరలి విముక్తి ఉద్యమం సుదర్శముగా ఆంధ్రప్రదేశ్, గుజరాత్, యు.పి. రాష్ట్రాలు ఏకు కొత్త పథకాల్ని సూచించాయి. వీటిని పరిశీలించే నిమిత్తం జాతీయ కమిటీ పాలక వర్గం ఒక ఉపసంఘాన్ని వేసింది. నేటి సమావేశానికి కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్ అధ్యక్షత వహించారు. ఇప్పటికి ఆమోదింపబడిన 11 ప్రాజెక్టులను గురించి కూడా సమీక్ష జరిగింది.

విజయవాడ వద్ద తలపెట్టిన పశుగ్రాస సమ్మిశ్రణ యంత్రం కొరకు 14 లక్షలు రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన ఆరు లక్షలూ విదేశాల్లోని ఋద్బాధా విముక్తి ఉద్యమ కమిటీ సహాయం ద్వారా లభిస్తుంది.

గుజరాత్ సూచించిన మూడు ప్రాజెక్టులు ఇవి: 27.75 లక్షల ఖర్చుతో రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలందు భూసార సంరక్షణ పథకాలు, 25.58 లక్షలతో వెరావల్ వద్ద బోటు నిర్మాణ కేంద్రం స్థాపన; మాంగ్రోల్ వద్ద ఒక సర్వీసు స్టేషన్ ఏర్పాటు.

యు. పి. ప్రభుత్వం సూచించిన పథకాలు కూడా వ్యవసాయానికి సంబంధించినవే.

నల్లగొండలో 1094 మంచినీటి బావుల నిర్మాణానికి సంకల్పం

పాములపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవననిర్మాణానికి అనుమతి

(గోలకొండ పత్రిక విలేఖరి)

నల్లగొండ, ఆగస్టు 29

50 వేల రూపాయల వ్యయముతో మిర్యాలగూడా పంచాయతిలోని పాములపాడులో 12 పడకలు గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి నల్లగొండ జిల్లా పరిషత్తు ఆర్థిక, పన్నుల విధి పుస్థాయీ సంఘము అనుమతి ఇచ్చినది. ఈ సంఘ సమావేశానికి శ్రీ టి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ ఆరోగ్య కేంద్రంకోసం పాములపాడు ప్రజలు ఆరు వేల రూపాయలు విరాళమిచ్చారనీ. మరో నాలుగు వేల రూపాయలు విలువ చేసే సామాగ్రి ఇవ్వడానికి సిద్ధంగాఉన్నారనీ పరిషత్తు అధ్యక్షులు సభ్యులకు తెలిపారు.

152 పాఠశాల భవనాలమరమ్మత్తుకోసం 25 వేల రూపాయలు మంజూరు చేస్తూ ఈ స్థాయీ సంఘం మరోతీర్మానం చేసింది.

గ్రామాలలో మంచినీటిసౌకర్యాలు సమకూర్చడానికి గాను తొలి కిత్తాగా కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల 62 వేల రూపాయలు కేటాయించినదని ఆయన సభ్యులకు తెలియజేశారు. 1094 మంచినీటి బావుల నిర్మాణానికి సంకల్పించబడింది. ప్రతి గ్రామానికి సురక్షితమైన కనీస మంచినీటి బావి నిర్మించబడుతుంది.

నేపాల్ రాయబారి విందు

నేపాల్ రాజకుటుంబం గౌరవార్థం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

భారతదేశంలోని నేపాల్ రాయబారి, మహేంద్ర రాణా, రాజరత్న గౌరవార్థం నిన్న విందు ఇచ్చారు. రంగురంగుల విద్యుద్దీపాలతో "నేపాల్ రాయబార కార్యాలయం అలంకరించబడింది. ఈ విందుకు ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ప్రధాని నెహ్రూ శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ్యమంత్రులుడన్న పౌర మరియు సైనిక అధికారులు హాజరయినారు.

వస్తువుల రవాణాకు ప్లాస్టిక్ మందసాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

యూ॥టెక్‌లోని వెర్క్స్ పూర్ ఇంజనీరింగ్ వర్క్స్‌కు చెందిన ప్లాస్టిక్ శాఖ వారు, శీతలీకరణ విధానముతో వస్తువులను రవాణాచేసే ప్లాస్టిక్ మందసాలను తయారు చేస్తున్నారు. వీటిని లారీల మీద ఎక్కడికైనా తీసుకువెళ్ళటం సులభం. వీటి బయటి గోడలు పోలిస్టర్‌తోనూ, లోపలి గోడ అల్యుమినియమ్ రేకుతోను తయారు చేయబడినవి. ఈ గోడల మధ్య ఒక ప్రత్యేక ద్రవ మిశ్రమాన్నుంచుటవలన, ఉష్ణ నిరోధం జరుగుతుంది. కారణముగా మందసంలోపల చల్లగా వుంటుంది. వస్తువులు చెడిపోవు. మాంసం, చేపలు, గుడ్లు మొదలయినవాటిని చెడిపోకుండా దూర ప్రదేశాలకు ఈ మందసాల ద్వారా రవాణా చేయవచ్చు. ఈ మందసాలను మనకురావలసిన కొలతలలో తయారు చేసిస్తారు. సహజముగా ఇవి ఇరవై రెండు అడుగుల పొడవు, యెనిమిది అడుగుల వెడల్పు, ఏడు పాయింట్ల తొమ్మిది అడుగులు ఎత్తు పరిమాణంలో వుంటాయి. వీటి బరువు 1210 కిలోగ్రాములు. వీటిని లారీల్లోకి ఎత్తటం గాని, క్రిందకుదించటం గాని, చాలా సులభం.

వెనుకబడిన తరగతుల కన్వెన్షన్

అధికంగా ఆవర్గాలవారు పాల్గొనాలని విజ్ఞప్తి

కరీంనగర్, ఆగస్టు 29

కరీంనగరం జిల్లా వెనుకబడ్డ తరగతుల ఆర్థిక సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ పి. శంకరయ్యగారు ఈ దిగువ విజ్ఞప్తి పత్రికాముఖమునప్రకటిస్తున్నారు.

"ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఆర్థిక సంక్షేమ సంఘం యొక్క కన్వెన్షన్ డాక్టర్ యు. యన్. లక్ష్మీనరసయ్య పరిశ్రమశాఖామంత్రి గారి అధ్యక్షతన బొగ్గులకుంటలో నున్న ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనములో 1965 సెప్టెంబరు 1. ఆదివారం ఉదయం 9 గంటలనుండి ప్రారంభింపబడుతుంది. కాబట్టి కరీంనగరం జిల్లాకు సంబంధించిన వెనుకబడ్డ తరగతులకు సంబంధించిన కార్యకర్తలందరు, ముఖ్యంగా కార్యవర్గ సభ్యులు, తమకు సంబంధించిన కార్యకర్తలందరితో విచ్చేసి, ఈ సమావేశంలో పాల్గొని, జయప్రద మొనరించుటకు స్వరవిధముల సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను".

నల్లగొండ జిల్లాలో నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధి ఆవశ్యకత

(గోలకొండపత్రిక విలేఖరి)

నల్లగొండ, ఆగస్టు 29

శ్రీ సి.హెచ్. శంకర్‌రావు ఎం.ఎల్.ఏ. ఒక పత్రికా ప్రకటనలో ఈ విధముగా పేర్కొన్నారు. నల్లగొండ తాలూకా నీటి పారుదల విషయంలో చాలా వెనుకబడియున్నది. ప్రస్తుతము తాలూకాలో 35875 ఎకరాలభూమి మాత్రమే సాగుచేస్తూ ఉన్నారు. 210 గ్రామాలలోనీటి సరఫరా లభించినట్లయితే వ్యవసాయోత్పత్తి పెరగటానికి మంచి అవకాశముయున్నది. ఈ తాలూకాలో ప్రవహించుచున్న నదుల నీటిని వినియోగంలోకి తెచ్చిన అదనముగా ఒకలక్ష ఎకరాల భూమి సాగుకావడానికి వీలుంటుంది. గడ్డంవారి ఎడవల్లి మరియు చండూరు గ్రామాలవద్ద రెండు ఆనకట్టల నిర్మాణం జరిగిన 40 గ్రామాలకు నీటి సరఫరా అయి 45 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చును.

సోలిపురం, శ్రీనాథపురం, పులిమామిడి, రాంఅడుగు, నిర్సనమట్ల గ్రామాలవద్ద ఆనకట్టలు వేసినతాలూకాలో ఆవరించియున్న పేదరికము రూపుమాపడానికి అవకాశముంటుంది.

పెద్దపల్లిలో గణేశ మహోత్సవములు

పెద్దపల్లి, ఆగస్టు 29

నూతనముగా ఈ సంవత్సరము జిల్లా పరిషదున్నత పాఠశాల పెద్దపల్లి విద్యార్థులచే మూడు రోజులు గణపతి ఉత్సవములు జరుపబడినవి.

మొదటిరోజు మంగళ వాద్యములతో వినాయకప్రతిష్ఠాపన సాయంత్రము అయిదుగంటలకు శ్రీ రాజలింగశాస్త్రి గారువినాయకోత్పత్తి "శమంతకమణి" గూర్చిన మహాపన్యాసముతో శ్రోతల తన్మయులగావించిరి. విద్యార్థిలో దేశభక్తికి దైవభక్తియు మూలమయినది. అందులోను విద్యాధి దేవత అయిన వినాయక ఉత్సవములు ఏకగ్రీవముగా విద్యార్థులు విద్యాలయంలో జరుపుచున్నందుకు వారిలోనిసంఘీభావము- దేశరక్షా దీక్షతను కలిగియుండును. మరియు అన్నివిద్యలవలె అధ్యాత్మికముగూడ విద్యార్థికి తప్పనిసరిఅని వారు అనిరి, రెండవ రోజు సాయంత్రం శ్రీ నంబయ్య, లక్ష్మీనారాయణ, రామచంద్రశర్మగార్ల పర్యవేక్షణతో సంగీతపోటీ మరియు శ్రీ చింపిరి రెడ్డిగారి (స్థానికోపాధ్యాయులు) దర్శకత్వమున చిత్రీకేషధారణ తర్వాత శ్రీ స్వామి సదానంద అవధూతలు, వాద్యవిద్వాంసులు శ్రీయుత పూజారి మల్లయ్యగారి వాద్యవిశేషముచే శ్రోతలకు శ్రావ్యమయిన సంగీతామృతమును మరియు పోటీలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు బహుమతు లొసంగిరి. మూడవరోజు శ్రీ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల క్రమశిక్షణకు మనోస్థైర్యమునకు మూలమయిన వినాయకఉత్సవమును గూర్చి విద్యార్థులకు బోధచేసి కార్యక్రమములలో పాల్గొనిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేసిరి.

పెద్దపల్లిపురపాలక సంఘాధ్యక్షులు విద్యార్థుల హృదయాలు దైవచింతనకు కూడ తోడ్పడినందుకు సంతసించి ఈ కార్యక్రమములో పాల్గొని విజయవంతము గావించిరి. 4వ రోజు సాయంత్రము 4 గంటలకు వినాయకుని ఊరేగింపులో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తదితర పురప్రముఖులును పాల్గొని విజయభేరులతో అవభృద మొనరించిరి. ఈ కార్యక్రమాలలో స్థానిక ఉపాధ్యాయులైన శ్రీ పి. లక్ష్మణ్‌రావు, శ్రీ ప్రసాదరావు, కమలాకర్, శంకర్ రావుగార్లు సభాఅలంకరణ మొదలగునవి గావించిరి.

సెప్టెంబరు 1 నుండి కర్నూలుకు బస్సు

హైదరాబాద్, ఆగస్టు 29

రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారు సెప్టెంబరు 1 నుండి కర్నూలుకు బస్సు నడుపనున్నారు. రోజూ కర్నూలుకు ఒక్క బస్సు నడుస్తుంది. హైదరాబాద్ నుండి మధ్యాహ్నం 3 గంటలకు బైలుదేరే యీ బస్సు జడ్చెర్ల, బిజనాపూర్, వనపర్తి, పెబ్బేర్ల మీదుగా రాత్రి 9-30కు కర్నూలు చేర్తుంది. మళ్ళీ కర్నూలులో ఉదయం 5 గంటలకు బైలుదేరి మధ్యాహ్నం 11-30కు హైదరాబాద్ చేర్తుంది.

హైదరాబాద్ - కర్నూలుల మధ్య ఛార్జీలు. 6.60 లు.

వృత్తి పనివారికి శిక్షణావశ్యకత

రాష్ట్రప్రతినిధుల సమావేశంలో ప్రొ॥ వి. కె. ఆర్. వి, రావ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

వృత్తి పనివారి శిక్షణ రంగానికి చెందిన రాష్ట్రప్రతినిధుల సమావేశములో ప్రసంగిస్తూ ప్రణాళికా సంఘ సభ్యుడు ప్రొఫెసరు వి. కె. ఆర్. వి. రావు వృత్తి పనివారి శిక్షణ మెరుగుపరచడానికి, శిక్షణ ప్రమాణాలు పెంపొందింప చెయ్యడానికి చర్యలు తీసుకోవాలనీ, ఇందు నిమిత్తం చాలిన తమంది శిక్షణ పొందిన వృత్తి విద్యాబోధకులను, చాలిన మేరకు ఇతర సాధన సంపత్తిని సమకూర్చాలనీ,ఇలా సమకూర్చడములో ఏవైనా ఇబ్బందులు కలిగితే వాటిని వెంటనే తొలగించాలనీ అన్నారు.

ఆయన తమ ప్రసంగంలో ఉత్పత్తి కర్మాగారాలు, యంత్రాలపై పెట్టే పెట్టుబడిలాగానే వృత్తి పనివారి శిక్షణపై పెట్టే పెట్టుబడికూడా చాలా ముఖ్యమనీ, జాతీయ ఆర్థిక వ్యవస్థకు, ఉత్పత్తి పెంపుదలకూ వృత్తి పనివారి శిక్షణ అత్యంత ముఖ్యమని కూడా అన్నారు. వివిధ రాష్ట్రాలలో ఎంతమంది వృత్తిపనివారు అవసరమో, ఆయారంగాలలో ఎంతమందిని సమకూర్చడము జరిగిందో వివరించే సమగ్ర సర్వేలు నిర్వహించాలని ఆయన సూచించారు.

దేశములో వృత్తి విద్యా శిక్షణ సంస్థల సంఖ్య క్రమముగా పెరిగింది. ప్రథమ పంచవర్ష ప్రణాళికాకాలంలో వృత్తి విద్యా శిక్షణ సంస్థలు 59 మాత్రమే ఉండగా ద్వితీయ ప్రణాళికలో వీటి సంఖ్య 167కు పెరిగింది. తృతీయ ప్రణాళికా కాలములో వీటి సంఖ్య 323 వరకు పెంచాలని లక్ష్యముగా పెట్టుకొన్నారు.వీటిలో చదువుకొనేవారి సంఖ్య మొదటి ప్రణాళికా కాలములో 10,500 మాత్రమే కాగా వీరి సంఖ్య రెండవ ప్రణాళికా కాలములో 42,000కు పెరిగింది. తృతీయ ప్రణాళికా కాలములో వీటిల్లో నీట్ల సంఖ్య ఒక లక్షకు పెరుగుతుంది.

పంజాబ్‌లో వరదలు

చండీఘర్, ఆగస్టు 29

పంజాబ్‌లో వరదలవల్ల 946 గ్రామాలకు నష్టంకలిగింది. వరదనీరు రోహటక్ జిల్లాలోని ఎనమిదిగ్రామాలలో ప్రవేశించింది. రోహటకుజిల్లాకు ముఖ్యంగా గోహనాతహసిల్ గ్రామాలకు ఈ వరదలవల్ల నష్టము కల్గింది.

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ

ఉస్మాన్ ట్రేడ్ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (422 62)

హైదరాబాద్, ఆగస్టు 29.

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలాకులుబియ్యం	57-00 59-50
గుజ్జలు	62-00 64-50
19 నెంబర్లు	54-00 58-50
దొడ్డబియ్యం	51-00 53-00
బసంగి	52-00 55-00
నానకరాములు	59-00 64-00
బాగారు తీగెలు	68-00 71-00
గొట్టెబియ్యం	47-00 50-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 70-00
కొత్తసాంబర్లు	65-00 78-00
పాతసాంబర్లు	68-00 78-00
తుసుమబియ్యం	61-00 62-00
పచ్చన్నలు	32-00 35-00
చట్టిజొన్నలు	30-00 35-00
తెల్లజొన్నలు	40-00 45-00
పసుపు	140-00 145-00
కందులుపెద్దవి	61-00 63-00
కందులుచిన్నవి	58-00 59-00
మినుములు	58-00 63-00
సెనగలు	41-00 44-00
పెసలు	38-00 41-05
ఉలవలు	30-50 31-00
తెల్లం	95-00 104-00
మిరపకాయలు	200-00 270-00
చింతపండు	40-00 65-00
వుల్లిగడ్డ	26-00 32-50
యెల్లిగడ్డ	80-00 90-00
తెల్లనువ్వులు	89-00 10-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	42-00 45-00
ఇలాసిపల్కు పెద్దది	104-00 107-00
ఇలాతిపల్కు సం॥1కి	78-00 87-00
బన్సిగోధుమలు	52-00 65-00
శర్బతిగోధుమలు	51-00 53-00
కందిపప్పు పెద్దది	85-00 88-00
కందిపప్పుచిన్నది	77-00 79-00
సెనగపప్పు	52-00 55-00
మినుపపప్పు	95-00 96-00
పెసరపప్పు	58-00 63-00
పల్కు నూనె 10కిలో	19-75 19-18
బిన్నివిండి	26-00 26-00
తిగింజలు	34-00 38-00

చీకోడులో రక్షణ నిధి వసూలు

(గోలకొండపత్రిక విలేఖరి)

అందోలు, ఆగస్టు 29

అందోలుతాలూకా చీకోడుగ్రామములో నేటి వరకు గ్రామప్రజలంతా కలిసి చెల్లించిన రక్షణనిధి రు. 1001. యిట్టి నిధివసూళ్ళు పంచాయతీ కమిటీ అధ్యక్షులు శ్రీ మల్లయ్యగారు, దేశపాండే లక్ష్మణ్ రావు తదితర ప్రముఖులు చాల కృషి చేసినారు.

భూమిని రాళం

యీగ్రామానికి చెందిన దేశపాండే శ్రీ లక్ష్మణ్ రావు యీ గ్రామములో నిర్మాణమునకు కృషి జరుగుచున్న బేసిక్ పాఠశాలకుగాను 2 ఎకరముల తన స్వంతభూమిని ఉచితంగా యిచ్చుటకు ఒప్పుకున్నట్లు శ్రీ లక్ష్మణ్ రావు దేశ్‌పాండే తెలుపుచున్నారు. వారికి విద్యార్థులంటే చాల అభిమానం. ప్రతి వారువిద్యార్థులగురించి యథాశక్తితో తోడ్పడాలని వారు విజ్ఞప్తిచేయుచున్నారు-

17వ వారం

కుటుంబములవారు మొదలు, ప్రాధాన్యం యివ్వవలసిన ఉత్తమ విశేష చిత్రం.

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుభాషిణి, ఓంప్రకాష్.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ - హైదరాబాద్

ఆటలు: [illegible], 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

8వ వారం!

ఉత్తమ చిత్రాల వారి:

బిన్ బాదల్ బర్సాత్

Bin Badal Barsaat

తా: ఆశాపరేఖ్, బిశ్వజిత్, నిషి, దేవికిషన్, మహమూద్.

జమ్‌ఖండ్ మహల్

(పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

-శ్రీ నినీ కార్పొరేషన్ విడుదల.

6వ సంయుక్త వారం
ఈ చిత్రం చూసిన తర్వాత యువకులతో మీరు కటువుగా ప్రవర్తించలేరు; వారి దృక్పథాన్ని అపహాస్యం చేయ సాహసించలేరు.....
వసంత్ జోగ్లేకర్స్:
ఆజ్ ఔర్ కల్
తా॥ అశోక్‌కుమార్, సునీల్‌దత్, నందా, తనూజా, సుదేశ్‌కుమార్, ఆగా, సుమల్.
దిల్షాద్-హైదరాబాద్ మినర్వా-సికింద్రాబాద్
ఆటలు: 3-15, సా॥ 6-30, రాత్రి 9-30.
—దిల్షాద్ విడుదల.

4వ సంయుక్త వారం!

రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30

4వ సంయుక్త వారం
విశోదాన్ని, ఉత్సాహోద్రేకాల్ని, తన్మయానుభూతిని లభింప జేయగల ఉత్తమ చిత్రం.
ఆర్, ఆర్. ఫిలిమ్స్:
గర్ల్స్ హాస్టల్
తా॥ అజిత్, నళినీజయవంత్, జానీవాకర్.
దర్శకత్వం: రవీంద్రదేవ్ సంగీతం: రవి
ప్యాలెస్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

నేడే సా॥ 2-30 కు మాట్నీతో ప్రారంభం
అనురూపా వారి:
అనురాగం
(తెలుగు)
దర్శకత్వం: రామినీడు. సంగీతం: పెండ్యాల.
తా: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, చలం.
రీగల్ హైదరాబాద్ జగత్ సైదాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—వాణి విడుదల.

నేడే సా॥ 3-15 గం॥ లకు విడుదల
భక్తి, శక్తి, భారతమ్యానికి తప్పక చూడండి
శ్రీ వేంకటరామా ఫిలింస్ వారి
విధిమాయ
కృష్ణకుమారి జయంతి కాంతారావు రాజబాబు రమురామయ్య మిక్కిలినేని నిత్యనర్తనరావు ....
కమల్ - హైదరాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30 గం.
—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

ఆర్టిన్ జంతు ప్రదర్శనశాల:

పగలును రాత్రిగా, రాత్రిని పగలుగా చేసిన శాస్త్రజ్ఞులు

వాషింగ్టన్, ఆగస్టు 29-
అమెరికా వాషింగ్టన్‌లోని "ఆర్టిన్" జంతు ప్రదర్శనశాల ఇటీవల నవ సూటఇరవై నవ వార్షికోత్సవము జరుపుకున్నది. ప్రదర్శనశాల ప్రపంచములోకల్లా ప్రాచీనమైనది. విహంగ శాల, మత్స్యప్రదర్శన శాలలను మినహాయించి, కేవలం జంతు ప్రదర్శన శాలను మాత్రమే లెక్కలోకి తీసుకుంటే వయసులో లండన్, పారిస్‌లకే ప్రథమ, ద్వితీయ స్థానాలు లభించుతాయి ఆర్టిన్ తృతీయస్థానం.

కనుల పండువగావుంటే ఈ జంతు ప్రదర్శన శాలలో పదమూడువందల రకాల వివిధ తరగతులకు చెందిన ఆరువేల జంతువులున్నాయి. ఇవి సుఖంగా నివసించటానికి కావలసిన సరుపాయాలన్నీ వున్నాయి. విశేషమేమంటే ఆయా జంతువులు, పక్షులు, చేపలు ప్రకృతిలో యెట్లా నివసిస్తాయో ఈ ప్రదర్శన శాలలో వాటికి అటువంటి వసతులే కల్పించబడుతున్నాయి-ఉదాహరణకు పక్షులు ప్రకృతిలో ఆ చెట్టుమీదనుంచి ఈ చెట్టుమీదకు ఎగురుతూ స్వేచ్ఛగా తిరిగుతూ వుంటాయి. ఈ ప్రదర్శనశాలలోని విహంగ విభాగంలోని పక్షులూ అంతే. చూడవచ్చిన వాటికీ వాటికీ మధ్య ఏ అడ్డూ లేదు. అవి నిర్భయంగా అటూ ఇటూ తిరుగుతుంటాయి. మనుష్యుల దగ్గరకొస్తాయి. మనమిచ్చే మన చేతుల్లోని ఆహారాన్ని తింటాయి. ఇవి ఈమధ్య అల్లరి పనులు నేర్చుకున్నాయి. వచ్చినవారి సంచుల్లోనుండి వస్తువులు దొంగిలించటం వంటి కొంటె పనులు చేస్తున్నాయి. రంగురంగుల పక్షులు, రాగాలుపాడే పక్షులు, ఈ విహంగ శాలలో ఎన్నో రకాల పక్షులున్నాయి.

పెంగైన్ పక్షుల కోసం, ప్రత్యేకముగా గుట్టలు, వాటిలో గుహలు, చుట్టూ కొలనులు నిర్మించారు. వాటిని పెంగైన్ ద్వీపాలనవచ్చు. ఈ పెంగైన్ జాతుల్లో కింగ్ పెంగైన్‌లు గూడా వున్నాయి. ఇవి అన్‌టార్కిటిక్ ప్రాంతములో నివసించేవి. తీక్షణంగా వుండే ఎండ, వేసవికాలం వీటికి పడదు. అందువలన వీటి నివాసాలను శీతలీకరణ చేయటం అవుతుంది. అలాగే మరో రకం పెంగైన్ [illegible] చలిపడదు. శీతాకాలంలో వీటినివాసాలు వెచ్చగా వుండేట్లు చేస్తారు. పెంగైన్ గుట్టల చుట్టువున్న కొలనుల్లోనికి తీరియానుంచి తీసుకురాబడిన నీలు మృగాలున్నాయి

మత్స్య ప్రదర్శనశాలలో సుమారు వాల్గువందల ఏభై రకాలచేపలు, నీటి జంతువులు, సముద్రంలో అవురూపంగా కనుపించే జాతులూవున్నాయి. ఇంద్రధనుస్సులు, పంచవన్నెలు, ఏక వర్ణాలు, ద్వివర్ణాలు, ముచ్చటైన మూడు రంగులు కలవి. బంగారుచేపలు చిన్నవి, పెద్దవి, రకరకాలూ వాటిలో ప్రత్యేకంగా నిర్మించబడిన నలభై జలమందిరాల్లో విద్యుద్దీపాల కాంతిలో తిరుగాడుతూ, మనసుకు ఆహ్లాదాన్ని కల్గించుతూ వుంటాయి.

నిశాచర జంతువులకోసం ప్రత్యేక మందిరాల్ని నిర్మిస్తున్నారు. నిశాచర జంతువులంటే పగలు నిద్రపోయి, రాత్రిళ్ళు మేల్కొని వుంటేవి. మరి చూచే వాళ్ళు పగలేకదా వచ్చేది, ఇవి నిద్రిస్తుంటాయే ఆ సమయంలో అలా టూరు కడుతూ, అందుకని, మందిరాల్లో పగలును రాత్రిగానూ, రాత్రినిపగలుగానూ కారుమారుచేసే విధానం కనిపెట్టారు. అంటే ఈ జంతువులకు పగలు రాత్రిగా వుంటుంది. అవి మేల్కొని వుంటాయి. రాత్రి పగలుగా వుంటుంది గాబట్టి ఇవి నిద్రించుతాయి. ఇదువలన శాస్త్రజ్ఞులకు గూడా వాటిని గూర్చి పరిశోధించే అవకాశం కలిగించటం. ఈ విభాగానికి అంధకారప్రపంచమని పేరు పెట్టారు. ఇటీవల జరిగిన నూట ఇరవై నవ వార్షికోత్సవ సందర్భంలో ఈవిభాగాన్ని మహారాణి శ్రీమతి జూలియానా ప్రారంభించారు.

ఆదివాసర సంతతి, ఖిల్లుకాలు, ఎగిరే ఉడతలు, ఎన్నో రకాల గుడ్లగూబలు ఈ విభాగంలో వున్నాయి ఖడ్గమృగాలకు, ఎలుగు బంటులకు, నీటి గుర్రాలకు, పశువులకు సర్వాంగ ప్రత్యేక మందిరాలు ప్రస్తుతం నిర్మాణములో వున్నాయి. ప్రపంచంలో సామాన్యంగా కనుపించని ఎన్నో జంతువులు ఈ ప్రదర్శనశాలలో వున్నాయి. అంతే కాదు. ప్రపంచంలో సమసిపోతున్న కొన్ని జాతులు గూడా ఇక్కడ కనిపిస్తాయి. ముఖ్యంగా ఐరోపా అడవిరున్నలు ఇవి ప్రపంచంలోని తక్కిన వాటికన్నా చాలా బలిష్ఠంగా వుంటాయి. ప్రపంచంలో సుమారు నలభై మాత్రమే మిగిలి వున్నాయి. వీనిని ఈ జంతు ప్రదర్శనశాలలో చూడొచ్చు. అలాగే కంగారు, ప్రెజి వలిస్కీ అశ్వాలు (ప్రపంచంలో ఎనిమిదే వున్నవట) బవేన్ లేడి (ప్రపంచంలోవున్నది ఇరాక్కడనటనికేకరిస్తుంటబడిగింది.

వీటి ఆహారం క్రమబద్ధమైనది. అందువలన వీటి ఆరోగ్యానికి ఎటువంటి భంగంకలుగదు. రోజురోజుకు ఈజంతు ప్రదర్శనశాలలో జనాభా పెరుగుతున్నది. మరణాలకంటె జననాలే ఎక్కువవుతున్నాయి. పంతొమ్మిది వందల అరవై రెండులో రెండు వందల జంతువులు జన్మించాయి. కాని దురదృష్టమేమంటే బెంగాల్ పులి ఒకటి మరణించింది.

ఆర్టిన్ జంతుప్రదర్శనశాల, ప్రపంచములోని ఇతర జంతు ప్రదర్శనశాలలకు మార్గదర్శని చెప్పవచ్చు. ఇచ్చటి విహంగాల జంతుశాలల నమూనాలను తీసుకునివెళ్ళి ఇతర దేశాల్లో గూడా ఆరీతిగా నిర్మించటం జరుగుతున్నది.

భారతదేశంలో పారిశ్రామిక వ్యవసాయకఉత్పత్తులు

1962 సంవత్సర స్థితి

లండన్, ఆగస్టు 29

1962 లో భారత దేశమందు పారిశ్రామిక ఉత్పత్తులు గమనార్హంగా పెరిగాయి. ఈపెరుగుదల ముఖ్యంగా రసాయికానాలు, ఉన్ని, జనప నార ఉత్పత్తులు, ఉక్కు ఇనుము సామాగ్రిలో కాన్పించాయి.

భారతదేశమందు వ్యవసాయ ఉత్పత్తులందు చెప్పదగినమార్పేమీ కానరాలేదు. జనపనార, గోధుమ, తేయాకు పేరుమెనగ ఉత్పత్తులు తగ్గినవి. ప్రత్తి చెరకు, కాఫీ పంటలలో గూడ గొప్ప అభివృద్ధి కాన్పించలేదు.

మహబూబ్ నగర్ బహుళార్థ సాధకోన్నత పాఠశాల

విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము

(గోలకొండ పత్రిక విలేఖరి)

మహబూబ్‌నగర్, ఆగస్టు 29

తెలుగుభాష విశిష్టతను విద్యార్థులు గ్రహించాలనిరా. దివాకర వేంకటావధాని ఈనెల 20వ తేదీ స్థానిక బహుళార్థ సాధకోన్నత పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము చేస్తూ అన్నారు. పాఠశాల హాలులో జరిగిన ఈ సభకు స్థానిక ప్రముఖులు చాలా మంది హాజరైనారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. కృష్ణమాచార్యులు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పోషికృపా బాయిగారు స్వాగతము చెప్పారు. తెలుగు భాషలోని ఉత్తమ గ్రంథాలను గూర్చి వివరిస్తూ, కవిత్రయము రచించిన తెలుగు భారతము సంస్కృత భారతమునన్ని విధాల స్వతంత్ర కావ్యముగారూపొందినదనీ శ్రీ నాథుడు బమ్మెర పోతన లాంటి మహాకవులు మన రచనలలో అమృతాన్ని చిలికించారని ఆయన అన్నారు.

సాహిత్యములో పదాల పొందుపు నేయుకత్తె తెలుగుభాషలోకలదని దేశభాషలందు తెలుగు లెస్సఅని విద్యార్థులు చీకక సమయాలలో గ్రంథాలుచదివి, అందు లోనిసాహిత్య రసాన్ని పొందవలెనని ఆయన ఉద్బోధించారు.

జిల్లా విద్యాశాఖాధికారి కె. కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఆధ్యాపకులైనవారు ఆయా భాషలలోగల విశిష్టతను తమ మాతృభాషలోగల విశిష్టతను శాస్త్రీయంగా బోధించి, విద్యార్థుల అభిరుచిని పెంచవలనని నుడివిసి.

ఈ దిగువ వారు విద్యార్థి సంఘ కార్యవర్గమునకు ఎన్నికలో బడినారు.

అధ్యక్షులు, పర్వతరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీయుతులుగోపాల్ రెడ్డివిసారు అహమద్. కార్యదర్శి ప్రతాపరెడ్డి, ఉపకార్యదర్శులు, రాంగోపాల్ మిర్జా అలీగారు కోశాధిపతి బాలకిష్టయ్య.

చందుపట్లగ్రామ పాఠశాల భవన ప్రారంభోత్సవం

(గోలకొండ పత్రిక విలేఖరి)

నల్లగొండ, ఆగస్టు 29

చందుపట్ల గ్రామంలో నూతన పాఠశాలభవనానికి భువనగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో వారు ప్రసంగిస్తూ నిర్బంధ ప్రాథమిక విద్య ద్వారా తమ పిల్లలందరినీ పాఠశాలకు పంపవలెనని ప్రజలను కోరినారు. సమితి బి.డి.ఓ శ్రీ ఎడ్విన్ శేఖర్ విరాళంఇచ్చినప్రజలనుఅభినందించారు

నూటికి నూరుపాళ్ళు పన్నుల వసూలు

నల్లగొండ పంచాయతీ సమితిలోని గూడాపూర్ గ్రామ పంచాయతీ కమిటీ వారు స్థానికంలోనివన్నులను నూటికి నూరుపాళ్లు వసూలుచేసి ఇతర గ్రామాలకు ఆదర్శప్రాయులైనారు. ఈ ధనాన్ని గ్రామాభ్యున్నతి కార్యక్రమాలకు వినియోగపరచడానికి ప్రతిపాదన చేయబడినది. యువజన క్లబ్, మహిళామండలి, రేడియో రూరల్ భారం ఈ గ్రామ అభివృద్ధికి తార్కాణం.

నల్లగొండ జిల్లా మహిళా మహాసభ

నాగార్జునసాగరులో జిల్లామహిళా సభ జరుగుటకు నిశ్చయింపబడినట్లుగా నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మెన్ శ్రీ జి. యస్. రెడ్డి పేర్కొన్నారు. ఈ సభకు సమితి అధ్యక్షులు, ముఖ్య సేవికలు హాజరుకాగలరు. ఇదే సమయములో జిల్లా పరిషత్ సర్వసభ సమావేశం కూడాజరిగును.

కమలా బీడీఫ్యాక్టరీ కార్మికుల వివాదం

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, ఆగస్టు 29

బోధన్ కమలా బీడీ ఫ్యాక్టరీ యజమానులు కార్మికులు తమకూ నిచ్చెదమని డిమాండ్ నోటీస్ సంఘంద్వారా ఇచ్చినారు. యజమానులు కొన్ని ఆరోపణలు చేస్తూ కార్మికులకు చట్టరీత్యా ఇవ్వవలసిన వేతనములు కాంపెన్‌సేషన్ మరియు బోనస్‌లకు పంగనామాలు పెట్టడ్డి శంతో రామధ్య కొన్నిపత్రికలలో ప్రచారం చేశారు. అట్టి ఆరోపణలు నిజకావని బీడీ మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ ఎ. నీలరాం తెలియజేస్తూ ఉన్నారు. ఇతకుక్రితం 1960-61 బోనస్ విషయంలో ఇండస్ట్రియల్ కోర్టుయిచ్చిన తీర్పును అమలుపరిచే నిమిత్తం కార్మికులను పైన చీటికి మాటికి బెదిరాయించుచుండటం జరుగుచుసే ఉన్నదని వీరు తెలిపారు.

1963 ఆర్థిక సంవత్సరంలో శాంతికి ఆహార పథకం

వివిధ దేశాలకు లభించిన ఆహార పదార్థాలు

వాషింగ్‌టన్, ఆగస్టు 29

అమెరికా శాంతికి ఆహారం కార్యక్రమం క్రింద 1963 ఆర్థిక సంవత్సరంలో 152 కోట్ల 60 లక్షల డాలర్లు కిమ్మత్తుచేసే వ్యవసాయ దినుసులను విదేశాలకు రవాణా చేసింది.

ఇందులో 29కోట్ల డాలర్లుకిమ్మత్తు చేసే సరుకు ఇండియాకు సరఫరా అయింది.

ఆయా దేశాల స్థానిక ద్రవ్యాలలోనూ, దీర్ఘకాలిక డాలరు ఋణాల క్రింద జరిగిన అమెరికన్ ఆహారం, ప్రత్యక్ష అమ్మకాలూ కొత్తరికార్డు నమోదుకొన్నవి. విరాళాల కార్యక్రమం క్రింద సరఫరా అయిన సరుకులు 1962ఆర్థికసంవత్సరంప్రమాణానికిసమానముగాఉన్నవి

అయితే ఈయేడు శాంతికి ఆహారం కార్యక్రమం క్రింద విదేశాలకు ఎగుమతి చేయబడిన మొత్తం సరుకులు 1962 ఆర్థిక సంవత్సరంలో కంటే కొద్దిగా తక్కువగా ఉన్నవి. 1952లో 159 కోట్ల 10 లక్షల డాలర్లు చేసే సరుకు ఎగుమతి అయింది. అమెరికా వ్యవసాయ దినుసులను విదేశాలలో సైనిక సంబంధమైన ముడిపదార్థాలకు విక్రయించే ఒప్పందాలు తక్కువఅయినందువల్ల ఈతేడా వచ్చింది.

కాంగ్రెసు [అమెరికన్ పార్లమెంటు] కు పంపేనిమిత్తం ప్రెసిడెంటు కెనెడీకి సమర్పించబడిన 18 వ అర్ధ సంవత్సరపు శాంతికి ఆహార కార్యకలాపాల నివేదికలో శాంతికి ఆహారం డైరెక్టరు రిచర్డు రాయిటరు "మొత్తం అమెరికా విదేశీ సహాయకృషిలో అమెరికా అదనపు వ్యవసాయోత్పన్నులు నిర్వహించిన విజయవంతమైన భూమిక ఎంతో తృప్తికరంగా"ఉన్నది అన్నారు.

"శాంతికి ఆహారం కృషితాలూకు విరాళాల కార్యక్రమాల్లో ఒక ముఖ్య పరిణామం, విరాళాలుపొందే దేశాలు పిటిద్వారా స్వయంసమృద్ధి సాధించే పథకాలను అమలుజరుపుకోటం" అన్నారు శ్రీ రాయిటర్.

నిర్దిష్టమైన అభివృద్ధి పథకాలకు తోడ్పడే నిమిత్తం విరాళంగా ఇచ్చే ఆహారం 1962 ఆర్థిక సంవత్సరంలో 72 లక్షల డాలర్లు కిమ్మత్తుకలదిగా గా 1963 ఆర్థిక సంవత్సరంలో 7 కోట్ల 82లక్షల డాలర్ల దాకా పెరిగింది.

ఇట్టి ఆహార విరాళాలలో పెచ్చు భాగం రోడ్లూ పాఠశాలల నిర్మాణం వంటి స్వయం సహాయ పథకాలలో పనిచేసే వారికి వేతనాలు ఇవ్వటానికి వినియోగపడుతున్నవి. ఇట్టి పథకాల వల్ల 1963 ఆర్థిక సంవత్సరంలో 5,89,000 మందికి పనులు దొరికినవని ఈ నివేదికలో అంచనా వేయబడింది.

ఇట్లా ఆర్థికాభివృద్ధికి అమెరికా ఆహార విరాళాలను ఉపయోగించుకొనే దేశాలు: అల్జీరియా, దహోమా, ఇతియోపియా, మొరాక్కో, సోమాలి రిపబ్లికు, టాంగనీకా, టునీషియా, అఫ్‌గనిస్థాన్, ఇండియా, ఇరాన్, జాతీయ చైనా, హాంగ్‌కాంగ్, కొరియా, వియత్నామ్, బొలీవియా, బ్రెజిల్, డొమినికన్ రిపబ్లికు, ఈక్వెడార్, మెక్సికో సెయింట్ లూసియా.

గత ఆరుమాసాలలో పిల్లలకు ఆహార సరఫరా కార్యక్రమాలలో 13 శాతం పెరుగుదల ఉన్నదనీ ఇప్పుడు మొత్తం 4 కోట్ల మంది బడిపిల్లలు శాంతికి ఆహార కార్యక్రమం క్రింద రోజూ స్కూళ్లలో అమెరికన్ ఆహారం తింటున్నారనీ ఆ నివేదికలో ఉన్నది.

గత ఆరు మాసాలలో విరాళము క్రింద ఇచ్చిన దాంట్లో బలవర్ధక పదార్థాలను సరఫరాచేసే విషయమైబాగా పరిశీలనలు జరిగినవనీ, అందుకుగాను సోయాపిట్టలు, జున్ను, వెన్న తీయని సమగ్ర పాలు ఇచ్చే ఒకప్రయోగాత్మక పథకాన్ని అమలు జరుపుతున్నారని ఆ నివేదికలో ఉన్నది.

సదాశివపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

[గోలకొండ పత్రిక విలేఖరి]

సదాశివపేట, ఆగస్టు 29

సదాశివపేట మున్సిపాల్టీ ఈమధ్య పట్టణ మున్సిపాల్టీగా మారి న పట్టణములో పారిశుద్ధ్యత గురించి, అభివృద్ధి గురించి ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ జి. కృష్ణమూర్తి తగు చర్యలు తీసుకొనుచున్నారు. మున్సిపాల్టికి ఇవ్వవలసిన పాత బకాయిలను బాగుగా వసూలు చేయుచున్నట్లు తెలిసినది. సిమెంటు రోడ్లు నిర్మించుటకు మున్సిపాల్టి 70 వేలు మంజూరీ ఇచ్చినది. సెప్టెంబరు నెల 25 తేదీ నుంచి అక్టోబరు పన్ను అమలులోనికి తీసుకొనుచున్నది. చక్కగా పనిచేసే విషయములో తగు జాగ్రత్త వహించుచున్నట్లు చైర్మన్ శ్రీ యం. రాచయ్య మా విలేఖరితో అన్నారు.

సిద్దిపేటలో క్షేత్రయ్య త్రిశతి జయంతి

(గోలకొండ పత్రిక విలేఖరి)

సిద్దిపేట, ఆగస్టు 29

ఈ నెల 25 న తేదీ సాయంత్రం న్యూ హైస్కూల్ భవనంలో స్థానిక సాహిత్య వికాస మండలి ఎడమున మధురవాగ్గేయకారుడు, క్షేత్రయ్య త్రిశతి జయంత్యుత్సవములు జరుపబడినాయి. ఈ ఉత్సవము సందర్భమున సాహిత్య సంగీత సమ్మేళనముపర్పాటు యబడినది. ఈ సభకు వికాస మండలి అధ్యక్షులు శ్రీ వేముగంటి నర్సింహ్మాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ ప్రార్థనతో సభ ప్రారంభమైనది. శ్రీ వేముగంటి నర్సింహ్మాచార్యులు మాట్లాడుచు క్షేత్రయ్య పదాలు, సంగీత సాహిత్య నాట్యాలు త్రివేణి సంగములని, మరియు కవిత్వములు అందరిని ఆకర్షించేవిధంగా ఉన్నవనీ, శాస్త్రీయ సంగీతానికి ప్రాముఖ్యము తగ్గుచున్న ఈ తరుణములో క్షేత్రయ్య పద్యములను చక్కగా ప్రచారముచేసి ఆంధ్రుల సంగీతముయొక్క ప్రతిష్ఠను కాపాడాలనీ క్షేత్రయ్య సాహిత్య లోకమున చిరస్థాయిని కలిగించాడని, ఈతని కవిత్వముకన్న తెలుగు పదములు సామెతలు, ఉండవనీ, ఆయన తమ ప్రసంగంలో పేర్కొన్నారు. హైయ్యర్ సెకండరీ ఉపాధ్యాయులు, శ్రీ డి. నర్సింహ్మాచార్యులు క్షేత్రయ్య జీవిత విశేషాల గురించి చెబుతూ నాలుగు వేలకు పైగా కొత్త పదములను రచించారు. కాని నేడు నాలుగు వందల పదములు మాత్రమే ప్రచురించబడినవి.

కాలేజ్ లెక్చరర్ శ్రీ ఎస్. విశ్వనాథం మాట్లాడుచు క్షేత్రయ్య పదములు జయదేవుల అష్టపదులవంటివని పదాలు రచించి తాను తరించి ఇతరులను తరింపజేశారని ఆయన చెప్పారు. శ్రీ వెంకటరామయ్య పంతులు క్షేత్రయ్యకు సంగీతముతో సంబంధాల గురించి వివరించారు. తదుపరి సంగీత సమ్మేళనము జరిగినది. ఈ సమ్మేళనములో శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ ఆర్. గణేశం, క్షేత్రయ్య పదములను గానముచేసినారు.

[కాలేజీ లెక్చరర్] శ్రీ సత్యనారాయణ శ్రీ దేశపతి సీతారామశర్మ, శ్రీ బాలరత్నం, మొదలగువారు మధురమైన గీతములుపాడి సభికులను సంతోషపరచినారు. శ్రీ గణేశం తీయగా మురళి గానముచేసినారు. సాహితీ వికాస మండలి కార్యదర్శి శ్రీ వెంకటరామయ్యగారి కృతజ్ఞతలతో సమావేశము ముగిసినది.

లింగాయిపల్లి వార్తలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, ఆగస్టు 29

అందోలు కాలూకా లింగాయిపల్లి గ్రామములో పంచదార కొరతవల్ల అనేకమంది ఇబ్బందులకు గురిఅయ్యి సమీపంలోనున్న పాపన్నపేట గ్రామంనుండి జిల్లాకులో తెచ్చుకొని గడేశ్ చవితి జరుపుకున్నారు. కావున అక్కడి ప్రజలకునరిపోవు పంచదార మంజూరు చేయాలని అధికారులకు పంచాయతి కమిటీ అధ్యక్షులు శ్రీ పెంటయ్య విజ్ఞప్తి చేసినారు.

మురికికాల్వలు

ఈ గ్రామములో మురికి కాల్వలు నలుమూలల నదులవలె ప్రవహించటంతో గ్రామప్రజలకు అనేకముగా ఇబ్బంది కలుగుచున్నది. తాము మురికి కాల్వల కట్టడానికి సిద్ధంగా యున్నామనీ అధికారుల అనుమతి అవసరమని పలుసార్లు అధికారులను ప్రార్థించినను అనుమతి దొరకటంలేదని పంచాయతి కమిటీ అధ్యక్షులు శ్రీ పెంటయ్య తెలుపుతున్నారు.

దేశంలో లభించే బొగ్గు నిల్వల మదింపు

కమిటీ వివరాల సేకరిస్తున్నదని మంత్రి అలగేశన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

బొగ్గు వ్యవసాయరంగాల నిలవకమిటీ మన దేశంలో లభించే బొగ్గు నిలవలను మదింపు వేస్తున్నదని గనులు ఇంధన తైల శాఖ మంత్రి ఎ. వి. అలగేశన్ నిన్న లోకసభలో తెలిపారు.

శ్రీ దర్శన్ వేసిన ప్రశ్నకుసమాధానమిస్తూ ఈ కమిటీ 1965 మార్చి వరకు తనపనిని పూర్తి చేయగలదని ప్రభుత్వం ఆశిస్తున్నదన్నారు. ఇప్పటి వరకు ఇది రానిగంజ్, ఝారియా, తూర్పు కరంపూరా ప్రాంతముల దుర్భాగర్భములో నిక్షిప్తమై ఉన్న బొగ్గు నిల్వల గూర్చి సర్వేలు అందించింది.

అస్సాంలోని దేరాంగిరి ప్రాంతములో బొగ్గు నిల్వలున్నట్లు తెలిసినదని పి. సి. జాదువా వేసిన ప్రశ్నకు అలగేశన్ సమాధానమిచ్చారు. ఈ పథకాలం తర్వాత 1968 అక్టోబరు మధ్య నుండి జాతీయ గనుల అభివృద్ధి కార్పొరేషన్ [illegible] బొగ్గు పనుల [illegible] గారో కొండల ప్రాంతంలో [illegible] నిల్వలున్నాయని [illegible] మంత్రి చెప్పారు.

రఫీఅహమ్మద్ కిద్వాయ్ స్మారక బహుమతి

60-61 సంవత్సరాలకుగాను డా॥ శ్రీవాత్సవ, డా॥సుబ్రహ్మణ్యంగారికు ప్రదానం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

వ్యవసాయ రంగంలో కృషికిగాను సిద్ధేశ్వరప్రసిద్ధిన రఫీఅహమ్మద్ కిద్వాయ్ స్మారకబహుమతి తోటపని అంశంపై 1960, 1961 సంవత్సరాలకు డాక్టర్ హెచ్. సి. శ్రీవాత్సవ, డాక్టర్ వి. సుబ్రహ్మణ్యం అను యిద్దరు విజ్ఞాన శాస్త్రవేత్తలకు బహూకరించబడింది. మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థ డాక్టరు ఫలాల నిల్వ, రక్షణ విభాగానికి డాక్టర్ హెచ్. సి. శ్రీవాస్వవ అధిపతిగా వున్నారు. డాక్టర్ వి. సుబ్రహ్మణ్యం ఆ సంస్థ డైరెక్టరు, "రాజాపండ్లను, ముఖ్యంగా రామములగకాయ, బంగాళాదుంప, అనాసపండ్లను, నిల్వచేయటం, చెడకుండా కాపాడటానికి కొత్త పద్ధతులు" అన్న అంశంపై వీరిద్దరు సమష్టిగా పరిశోధనలు నిర్వహించినందుకు ఈ బహుమతి యివ్వబడింది.

ఈ యిద్దరు విజ్ఞాన శాస్త్రవేత్తలు రూ. 5000 బహుమతిని పంచుకుంటారు. డాక్టర్ హెచ్. సి. శ్రీవాత్సవ రూ. 3000/-, డాక్టర్ వి. సుబ్రహ్మణ్యం రూ. 2000 పొందగలరు.

రేపు న్యూఢిల్లీలోజరిగే భారతీయ వ్యవసాయ పరిశోధకమండలి (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఎగ్రికల్చరల్ రీసర్చ్) వార్షిక జనరల్ మీటింగ్‌లో కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి ఈ బహుమతిని యిస్తారు.

కీ॥శే॥ శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయ్ జ్ఞాపకార్థం ఈ బహుమతులకు ఆయనపేరు యివ్వబడింది. తోటపని, వ్యవసాయ ఇంజినీరింగ్, వ్యవసాయ రసాయనిక శాస్త్రం వంటి 11 అంశాలపై ఈ బహుమతులు యివ్వబడుతాయి. 1960-1961 సంవత్సరాలకు యిటీవల బహుమతులు ప్రకటింపబడినాయి. ఈ రెండేళ్లకు ఒక్క అంశంపైనే బహుమతి యివ్వబడింది. మిగతా 10 అంశాలలోను గొప్పఫలితాలేవీ సాధించబడినట్లు కన్పించనందున ఆ అంశాలపై బహుమతులు యివ్వబడలేదు.

1957 లో మరుగు అంశాలలో 7 బహుమతులు యివ్వబడినాయి. 1958, 1959లలో బహుమతులు యివ్వబడలేదు.



హైదరాబాద్-ఎ

శనివారం ఆగస్టు 31

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే) 6-55 భక్తిముక్తావళి: 7-00 తె-వా 7-15 విరామ సంగీతం 7-20 సంగీత శిక్షణ 7-30 సంగీత రూపకములనుండి పాటలు, 7-45 దేశభక్తి పాటలు: హిందీ, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేడియోకళాశాల (విజయవాడనుండి రిలే), 1-30 లలిత సంగీతం: 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు వలె 2-10ఉ-వా, 2020 హైదరాబాద్ వలె, 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 [illegible], 7-00 తె-వా, 7-15 నాట్: 7-25 [illegible] ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-30 హైదరాబాదు వలె 7-45 యాత్రికుని ప్రస్థానం రూపకం జాన్ బనియన్ [illegible] రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, 8-00 కిరాణా [illegible] అనుసంధాన [illegible] ప్రసంగ [హిందీ], ఆకాశవాణి విద్యాలంకార్. 8-15 ఆంగ్లంలో చర్చాగోష్ఠి, 8-30 (ఢిల్లీనుండి రిలే), 8-40 విరామ సంగీతం, 8-45 పరిచయ పత్రం 8-55 ప్రస్తుతాంశం, 9-00 పి. సి. జాదువా వేసిన ప్రశ్నకు అలగేశన్ సమాధానమిచ్చారు. ఈ పథకాలం తర్వాత 1968 అక్టోబరు మధ్య నుండి జాతీయ గనుల అభివృద్ధి కార్పొరేషన్ [illegible] బొగ్గు పనుల [illegible] గారో కొండల ప్రాంతంలో [illegible] నిల్వలున్నాయని [illegible] మంత్రి చెప్పారు.

పన్నాగనుల వజ్రాల వేలం అమ్మకం

సెప్టెంబర్ 2 నుండి

ఆరు వారాల పాటు

భోపాల్, ఆగస్టు 29

48 [illegible] గనులు కలవి 44.55 కారెట్ల వజ్రం "విజయ" పట్టి 20వ తేదీ నుండి ఆరు వారాల పాటు ఇచ్చగల పన్నా వజ్రాల సంతలో అమ్మకానికి ఉంచబడుతుంది. అర్థసంవత్సరము పాటు జరిగే ఈ హరాజులో మొత్తం 500 వజ్రాలు పెట్టబడుతవి. యిప్పటికీ పన్నా గనులలో పొరికినవేవు.

ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారతసంగీత కార్యక్రమము రమేష్ [illegible] అలాంకార్ (ఢిల్లీ నుండి రిలే), 11-05 ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

89.42మీ (3355కిలోసై)

ఉ॥6-30 హైదరాబాద్ వలె, 7-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

8-00 హైదరాబాద్ వలె, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ వలె 2-00 వేణువు, క్లారినెట్: నిలయ విద్వాంసులు, 2-30 ప్రసారసమాప్తి. 9-30 హైదరాబాదు, వలె, 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ హైదరాబాద్ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము(విజయవాడనుండి రిలే), 7-40విరామ సంగీతం, 7-45 హైదరాబాదు వలె, 8-00లయ విరామము, 8-15 హైదరాబాద్ వలె, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతము, 9-30 హైదరాబాద్ వలె, 11-05 ప్రసారసమాప్తి,

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు 6-45 శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రభాత, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 సంగీత శిక్షణ, 7-30 వాద్యబృందం 8-00 అం-వా, దేశభక్తిగీతాలు, 8-30 ఎస్.ఆర్. జానకిరామన్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 రేడియో కళాశాల, భారతదేశము: చైనా భూతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 3-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 దేశభక్తుడు కొండా వెంకటప్పయ్య ప్రసంగం, 7-40 విరామసంగీతం, 7-45 యాత్రికుని ప్రస్థావన రూపకం, (హైదరాబాద్ నుండి రిలే), 8-00 ఫిల్మ్ సంగీతము, 8-15 ఆంగ్లంలో చర్చాగోష్ఠి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తు